



సమస్యల బందిఖానా

కేంద్ర కారాగారంలో పరిమితికి మించి ఖైదీలు

- జిల్లా జైలు ఏర్పాటు ప్రతిపాదనలు బుట్టదాఖలు
- కనీసం విస్తరణ ఊసు కూడా లేదు
- మరోవైపు సిబ్బంది కొరతతో నిర్వహణపరమైన సమస్యలు
- ఐదేళ్లుగా కారాగార వ్యవస్థపై వైసీపీ ప్రభుత్వం శీతకన్ను
- సుప్రీంకోర్టు ఆదేశాలున్నా క్షమాభిక్ష లేదు
- తాజాగా తెలంగాణలో 230 మందికి క్షమాభిక్ష

ఎం.వి.పి.కాలనీ, జూలై 4: వైసీపీ ప్రభుత్వం గడచిన ఐదేళ్లలో కారాగార వ్యవస్థను పూర్తిగా విస్మరించింది. ఇందుకు నిదర్శనం విశాఖ కేంద్ర కారాగారం. గడచిన కొంతకాలంగా ఈ జైలు కిక్కిరిసి ఉంది. వాస్తవ పరిమితి 914 కాగా 1,700 నుంచి 2,200 మంది ఖైదీలు ఉంటున్నారు. అయినా విస్తరించే ఆలోచన చేయలేదు. జిల్లా జైలు నిర్మించుకోవడానికి స్థలం అడిగినా దానికీ మోక్షం లభించలేదు. ఐదేళ్లుగా ఖైదీల క్షమాభిక్ష అంశం పట్టించుకోలేదు. సిబ్బంది కొరత ఉన్నా, నియామకాలు లేవు.

ఐదేళ్లుగా క్షమాభిక్ష లేదు

ఏటా కమిటీ పరిశీలించి క్షమాభిక్ష ఇవ్వాలని సుప్రీంకోర్టు ఆదేశాలున్నాయి. కానీ వైసీపీ ప్రభుత్వం దీనిపై దృష్టిసారించనే లేదు. కొన్ని కఠినమైన సెక్షన్లలో శిక్షపడిన వారిని మినహాయించి, మిగిలిన వాటిలో...ఖైదీల సత్ప్రవర్తన, శిక్ష కాలం, రెమిషన్ వంటివి కమిటీ పరిశీలించి, వారిని విడుదల చేయాలని ఆదేశాల్లో స్పష్టంచేసింది. అయితే ఐదేళ్లుగా క్షమాభిక్షపై ఒక్క ఖైదీని కూడా విడుదల చేయలేదు. తాజాగా తెలంగాణ ప్రభుత్వం 230 మందిని క్షమాభిక్షపై విడుదల చేస్తుండడం ప్రస్తావనార్హం.

వేధిస్తున్న సిబ్బంది కొరత

రాష్ట్రవ్యాప్తంగా జైళ్ల శాఖలో ఐదు వందలకు పైగా కానిస్టేబుళ్ల పోస్టులు ఖాళీ ఉన్నాయి. ఆ పోస్టుల భర్తీకి వైసీపీ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదు. దీంతో కారాగారాల పరిపాలనా వ్యవస్థలో పలు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఓ పక్క జైళ్లలో ఖైదీల సంఖ్య పెరిగిపోతుండగా, మరోపక్క పదవీ విరమణల కారణంగా ఉద్యోగుల సంఖ్య ... మిగతా 6వ పేజీలో

జూకు కొత్త అతిథులు



జూకు చేరిన కామన్ స్కిరల్

ఇందిరా గాంధీ జూపార్కుకు గురువారం గుజరాత్ నుంచి కొత్త జంతువులు వచ్చాయి. వీటిలో ఆకుపచ్చ రెక్కల మకావ్, స్కార్లెట్ మకావ్, మిలిటరీ మకావ్, మీడియం సల్ఫర్ కకాటూ, స్లెండర్ టెయిల్డ్ మీర్కట్, రెడ్ నేక్డ్ వల్లబీ, స్క్విరల్ మంకీ తదితర 29 కొత్త జీవరాశులున్నాయి.

- వార్త I పేజీలో

మన్యం వీరుడికి నివాళి



అల్లూరి సీతారామరాజు జయంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహానికి నివాళులర్పిస్తున్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు. చిత్రంలో మేయర్ హరివెంకటకుమారి, కలెక్టర్ హరేంధిర ప్రసాద్ ఉన్నారు

సీఎస్ఈనే...



కంప్యూటర్ సైన్స్‌కు కొనసాగుతున్న డిమాండ్

- నగరంలో పేరొందిన రెండు ప్రైవేటు కళాశాలల్లో మేనేజ్‌మెంట్ కోటా సీటు రూ.6 లక్షల నుంచి రూ.7 లక్షలు
- మరో రెండింటిలో రూ.మూడు, నాలుగు లక్షలు
- పొరుగు జిల్లా కళాశాలలో రూ.5 లక్షలు
- వీటికి ఫీజులు అదనం
- ఈఏపీసెట్ కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభం
- ఏయూలోని రెండు కళాశాలల్లో 900 ఇంజనీరింగ్ సీట్లు
- 21 ప్రైవేటు కళాశాలలలో 17,190

విశాఖపట్నం, జూలై 4 (ఆంధ్రజ్యోతి): ఇంజనీరింగ్‌లో కంప్యూటర్ సైన్స్‌కు డిమాండ్ కొనసాగుతోంది. ప్రస్తుతం ఐటీ సెక్టార్‌లో సంక్షోభం ఉన్నప్పటికీ మెజారిటీ విద్యార్థులు కంప్యూటర్ సైన్స్ గ్రూపులోనే చేరేందుకు మొగ్గుచూపుతున్నారు. లక్షలు పోసైనా పేరున్న కళాశాలలో సీటు కొనుగోలుకు సిద్ధంగా ఉన్నారు. నగర శివారుల్లోని రెండు కళాశాలల్లో మేనేజ్‌మెంట్ కోటాలో కంప్యూటర్ సైన్స్ సీటు కావాలంటే రూ.ఆరు లక్షల నుంచి ఏడు లక్షల వరకూ చెల్లించాలి. మరో రెండు కళాశాలలు మూడు లక్షల నుంచి నాలుగు లక్షలు చెబుతున్నాయి. పొరుగు జిల్లాలో మరో కళాశాలలో కంప్యూటర్ సైన్స్ సీటు రూ.ఐదు లక్షలు పలుకుతుంది.

రాష్ట్ర సాంకేతిక విద్యా శాఖ నిర్వహించిన ఈఏపీసెట్ (ఎంసెట్)లో వచ్చిన ర్యాంకుల ఆధారంగా కౌన్సెలింగ్‌కు షెడ్యూల్ ప్రారంభమైంది. టాపర్లు పలువురు జేఈఈ అడ్వాన్స్‌డ్, మెయిన్స్‌లో కూడా ఉత్తమ ర్యాంకులు సాధించి ఉంటారు. అటువంటి వారంతా ఐఐటీ/ఎన్ఐటీ/తత్సమాన జాతీయ విద్యాసంస్థల్లో చేరతారు. అక్కడ సీట్లు రాని విద్యార్థులు ఏయూ ఇంజనీరింగ్ కళాశాల, నగర శివారుల్లోని నాలుగు, పొరుగు జిల్లాలోని ఒక ప్రైవేటు కళాశాలలో ప్రవేశాలకు మొగ్గు చూపుతున్నారు. ఇక్కడ కూడా కంప్యూటర్ సైన్స్ కోర్సులో చేరేందుకు ఇష్టపడుతున్నారు. ఏయూలో కంప్యూటర్ సైన్స్, ఐటీల్లో సీటు రాకపోతే ప్రముఖ ప్రైవేటు కళాశాలలో అదే కోర్సులో చేరడానికి మొగ్గు చూపుతున్నారు. అయితే మెరుగైన ర్యాంకులు రాని విద్యార్థులు ప్రైవేటు కళాశాలల్లో మేనేజ్‌మెంట్ కోటా సీట్ల కోసం యత్నిస్తున్నారు. ఆర్థికంగా స్థోమత కలిగినవారు లక్షల రూపాయలు పోసి సీట్లు కొంటున్నారు. నగర శివారుల్లోని రెండు కళాశాలల్లో మేనేజ్‌మెంట్ కోటాలో కంప్యూటర్ సైన్స్ సీటు కావాలంటే తొలుత ఆరు లక్షల నుంచి ఏడు లక్షల రూపాయలు కట్టాలి. ఆ తరువాత ఏటా రూ.2.25 లక్షల చొప్పున నాలుగేళ్లలో మరో రూ.తొమ్మిది లక్షలు చెల్లించాల్సి ఉంటుంది. అంటే మొత్తం రూ.15 లక్షల నుంచి రూ.16 లక్షలు అవుతుంది. దానికి పుస్తకాలు, రవాణా, ఇతరత్రా ఖర్చులు అదనం. మరో రెండు కళాశాలల్లో డొనేషన్లు, నాలుగేళ్ల ఫీజు కలిపి ... మిగతా 6వ పేజీలో

ఉమ్మడి జిల్లాలో ఇంజనీరింగ్ సీట్లు 18,090

ఉమ్మడి విశాఖ జిల్లాలో ప్రభుత్వ పరిధిలో ఆంధ్ర విశ్వవిద్యాలయంలో రెగ్యులర్, మహిళా కళాశాలల్లో కలిపి 900 సీట్లు, 21 ప్రైవేటు కళాశాలల్లో 17,190 సీట్లు...మొత్తం 23 కళాశాలల్లో 18,090 సీట్లు ఉన్నాయి. ఈ ఏడాది కొత్తగా ఆంధ్ర విశ్వ విద్యాలయం రెగ్యులర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఐటీలో 60 సీట్లకు ఏఐసీటీఈ అనుమతి ఇచ్చింది.

మత్స్యకార బోట్లకు ట్రాన్స్‌పాండర్లు

సముద్రంలో ఎక్కడున్నదీ చెబుతుంది

- ప్రమాదవశాత్తు ఏదైనా జరిగితే సులువుగా సమాచారం
- తక్షణం రక్షణ చర్యలకు అవకాశం
- మూడు నెలల క్రితమే పైలట్ ప్రాజెక్టు ప్రారంభం
- విశాఖలో ఐదు బోట్లకు అమర్చిన మత్స్యశాఖ అధికారులు
- పీకి పక్కన పడేసిన యజమానులు

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

సముద్రంలో చేపల వేటకు వెళ్లే మత్స్యకారులు ప్రమాదంలో చిక్కుకుంటే రక్షించేందుకు వీలుగా 'ట్రాన్స్‌పాండర్లు' (వైర్‌లెస్ కమ్యూనికేషన్‌కు సంబంధించిన పరికరం) ఏర్పాటుచేయాలని కేంద్ర ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టు చేపట్టింది. ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన కింద తీర ప్రాంత రాష్ట్రాలకు 3.5 లక్షల పరికరాలు ఇవ్వాలని నిర్ణయించింది. ఇవి ఇస్రో టెక్నాలజీతో పనిచేస్తాయి.



'ట్రాన్స్‌పాండర్' అనేది వైర్‌లెస్ టెక్నాలజీతో రూపొందించిన పరికరం. రేడియో ఫ్రీక్వెన్సీతో పనిచేస్తుంది. దీని ద్వారా సమాచారం ఇచ్చిపుచ్చుకోవచ్చు. మొబైల్ ఫోన్‌లో ఎలాగైతే టెక్స్ట్ మెసేజ్ చేసుకుంటారో ఇందులో కూడా అలా సమాచారం పంపుకోవచ్చు. సముద్రంలో ఎక్కడున్నా ఇది పనిచేస్తుంది. ట్రాన్స్‌పాండర్‌ని అమర్చేటపుడు దానిని సంబంధిత ఫిషింగ్ హార్బర్‌లోని మత్స్య శాఖ అధికారులతో లింకప్ చేస్తారు. ఆ బోటు సముద్రంలో ఎక్కడ తిరిగినా ఆ సమాచారం మత్స్య శాఖలో రిజిస్టర్ అవుతుంది. ఎంత దూరం వేటకు వెళ్లింది?, ఏ హార్బర్‌కు దగ్గరలో ఉంది?...అనే విషయాలు తెలుస్తాయి. అనుకోకుండా ఏదైనా ప్రమాదం సంభవించినప్పుడు ఆ సమాచారం బోటు నుంచి అందితే...వారు ఎక్కడున్నదీ అధికారులు సులభంగా గుర్తించగలుగుతారు. వెంటనే అక్కడకు కోస్టుగార్డును పంపించి రక్షిస్తారు. ట్రాన్స్‌పాండర్ బ్యాటరీతో పనిచేస్తుంది. బోటులో ఇంజిన్‌కి కనెక్ట్ చేస్తారు. ఇంజన్ రన్నింగ్‌లో ఉన్నంత సేపు ఇది ఆన్‌లోనే ఉంటుంది. మత్స్యకారులు ఒక్కోసారి ఇంజిన్ ఆపేసి సముద్రం మధ్యలో బోటును లంగరేసి వేట సాగిస్తారు. అటువంటి సమయాల్లో ఈ పరికరం పనిచేయడానికి బ్యాటరీ అవసరం అవుతుంది. అందుకని సోలార్ బ్యాటరీ ఏర్పాట్లు కూడా చేశారు. కేంద్రం 60 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం ఖర్చు భరించి వీటిని ఏర్పాటుచేయనున్నాయి.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వచ్చేసరికి చాలా స్వల్ప మొత్తంలో వీటిని ఇచ్చారు. విశాఖపట్నం జిల్లాకు కేవలం ఐదు మాత్రమే ఇచ్చారు. వాటిని ఇక్కడి మత్స్య శాఖ అధికారులు మూడు నెలల క్రితం ఐదు మెకనైజ్డ్ బోట్లకు అమర్చారు. వాటి పనితీరు ఆధారంగా మిగిలిన బోట్లకు అమర్చాలనేది ప్రభుత్వం ఆలోచన. అయితే అధికారులు ఇచ్చిన ట్రాన్స్‌పాండర్లను మత్స్యకారులు తీసి పక్కన పడేశారు. వాటిని ఉపయోగించడం లేదు. దానివల్ల బోటు ఎంతదూరం తిరిగింది?, ఎక్కడెక్కడికి వెళ్లింది...అనే సమాచారం అధికారులకు తెలుస్తుంది. ఆ వివరాలు గుట్టుగా ఉంచడానికో...మరే కారణమో తెలియదు కానీ వాటిని మత్స్యకారులు ఉపయోగించడం లేదు. అధికారులు కూడా దీనిపై పెద్దగా శ్రద్ధ పెట్టలేదు. దాంతో ప్రమాదంలో చిక్కుకుంటే సులభంగా గుర్తించే అవకాశం మత్స్యకారులు పోగొట్టుకున్నట్టు అయింది. ప్రభుత్వం బోట్లకు సబ్సిడీపై డీజిల్ ఇస్తోంది. వేటకు వెళ్లని బోట్లకు ఇవ్వడం లేదు. కోత విధిస్తోంది. ట్రాన్స్‌పాండర్లు ఉంటే ఆ బోటు వేటకు వెళ్లిందీ లేనిదీ అధికారులకు సులువుగా తెలిసిపోతుంది. అటువంటి సమాచారం వారికి అందకుండా చేయడానికే వాటిని బోట్ల నుంచి తొలగించారనే ఆరోపణలు ... మిగతా 6వ పేజీలో

ఖాకీ వసూల్



ఒక సబ్ డివిజన్ అధికారి దందా

- ప్రత్యేకంగా ఇద్దరు కానిస్టేబుళ్ల నియామకం
- తన పరిధిలోని స్టేషన్లకు వచ్చే సివిల్ కేసులపై ఆరా
- ఇరువర్గాలను తన వద్దకు పంపాలని సీఐలకు ఆదేశం
- బెదిరించి సెటిల్‌మెంట్లు
- కొన్ని కేసుల్లో రూ.లక్షల్లో వసూలు
- ఎన్ని ఫిర్యాదులున్నా పట్టించుకోని ఉన్నతాధికారులు

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

నగర పోలీస్ కమిషనరేట్‌లోని ఒక సబ్‌డివిజన్‌లో పనిచేస్తున్న అధికారి అడ్డగోలుగా రెచ్చిపోతున్నారు. తనకు సంబంధం లేని కేసుల్లో కూడా తలదూర్చి అందినకాడికి దండుకుంటున్నారు. తన కార్యాలయంలో ఇద్దరు కానిస్టేబుళ్లను పెట్టుకుని తన పరిధిలోని స్టేషన్లపై నిఘా పెట్టారు. సివిల్ కేసులు, చీటింగ్ కేసులకు సంబంధించి ఫిర్యాదులు వచ్చినట్టు తెలియగానే రెండు వర్గాలను పిలిపించుకుని తనదైన శైలిలో బెదిరించి సెటిల్‌మెంట్ చేస్తున్నారని సంబంధిత సీఐలే వాపోతున్నారు. పొరపాటున పరిశ్రమల్లో ఏదైనా ప్రమాదం జరిగితే రూ.లక్షల్లో వసూలు చేస్తున్నారు.

నగరంలోని ఒక సబ్‌డివిజన్ అధికారి వ్యవహారశైలి పోలీస్ శాఖలో చర్చనీయాంశంగా మారింది. తన పరిధిలోని నాలుగు స్టేషన్లలో నమోదయ్యే ముఖ్యమైన కేసుల దర్యాప్తులో సీఐలకు మార్గనిర్దేశం చేయడం, ఎస్సీ ఎస్టీ కేసుల దర్యాప్తు, సీపీ, డీసీపీ స్థాయి అధికారులు ఆదేశాలున్నప్పుడు మాత్రమే ఇతర కేసుల దర్యాప్తులో సదరు అధికారి జోక్యం చేసుకోవాల్సి ఉంటుంది. కానీ ఆ నిబంధన తనకు వర్తించదన్నట్టు ఆయన వ్యవహరిస్తున్నారని ఆ పరిధిలో పనిచేసే సీఐలు వాపోతున్నారు. ఇతర స్టేషన్లలో పోస్టింగ్ ఆర్డర్ పొందిన ఇద్దరు కానిస్టేబుళ్లను తన కార్యాలయానికి సీ-నంబర్‌పై తెచ్చుకున్నారని చెబుతున్నారు. వారిద్దరినీ తమ స్టేషన్లపై నిఘాకు ఉపయోగిస్తున్నారని ఆరోపిస్తున్నారు. తమ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుల్లో భూవివాదాలు, చీటింగ్‌కు సంబంధించినవి ఉంటే ఇరు వర్గాలను తన వద్దకు పంపాలంటూ తమను లేదంటే తమ కింద పనిచేసే ఎస్ఐలను ఆదేశిస్తున్నారని వాపోతున్నారు. రెండు వర్గాలను పంపిస్తే వారిద్దరినీ తన ఎదుట కూర్చోబెట్టుకుని బెదిరించి, ఏదోలా సెటిల్‌మెంట్ చేసుకోవాలనే నిర్ణయానికి వచ్చేలా చేయడం ఆయన ప్రత్యేకతగా చెబుతున్నారు.



ఆయన పరిధిలో ఒక సంస్థ గోడ నిర్మాణం పనులు చేస్తోంది. ఆ గోడ నిర్మాణం జరుగుతుండగా ఒక కార్మికుడు కిందపడి మృతిచెందాడు. దీనిపై సంబంధిత పోలీస్ స్టేషన్‌లో 174 సెక్షన్ కింద కేసు నమోదుచేశారు. కానీ సదరు అధికారి మాత్రం వదలిపెట్టకుండా ఆ కేసు దర్యాప్తు చేస్తున్న మహిళా ఎస్ఐకి ఫోన్ చేసి ఆ సంస్థ ప్రతినిధులను తన వద్దకు పంపించాలని ఆదేశించారు. మహిళా ఎస్ఐ ఆ సంస్థ ప్రతినిధులకు ఫోన్ చేసి ఆ అధికారిని కలవాలని సూచించారు. ఆమె సూచన మేరకు సంస్థ పీఆర్ఓ వెళ్లి కలిస్తే...'నువ్వు కాదు...మేనేజర్‌ను రమ్మని చెప్పు' అని పంపించేశారు. దీంతో మేనేజర్ వెళ్లగా సంస్థ నిర్లక్ష్యం వల్లే కార్మికుడు మృతిచెందాడని, చర్యలు తప్పవని బెదిరించారు. కేసు అక్కడితో ఆగిపోవాలంటే తనకు రూ.20 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారని పోలీస్ శాఖలో చర్చజరిగింది. చివరకు రూ.15 లక్షలకు బేరం కుదిరినట్టు ప్రచారం జరుగుతోంది. అదే పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు నెలల కిందట ఒక రసాయన పరిశ్రమలోని సీపీ-3 యూనిట్ వద్ద ప్రమాదం జరిగింది. అక్కడ పనిచేస్తున్న ఇద్దరు కార్మికులు తీవ్రంగా గాయపడడంతో ... మిగతా 6వ పేజీలో

వైసీపీ సమావేశంలో రచ్చ

- జిల్లా పార్టీ అధ్యక్షుడు లేకుండానే సమావేశం
- మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌కు పగ్గాలివ్వాలన్న ఒక వర్గం
- ఆయన వల్లే పార్టీ ఓడిపోయిందన్న మరోవర్గం
- రసాభాసగా ముగిసిన సమావేశం
- వలంటీర్ల వల్లే ఓడిపోయామన్న అమర్‌నాథ్

- మెయిన్ 3వ పేజీలో





విద్యార్థుల నిరసన

వైద్య కళాశాలల్లో ప్రవేశాల కోసం నిర్వహించే 'నీట్' ప్రశ్నపత్రం లీకేజీకి నిరసనగా విద్యార్థి సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు గురువారం నగరంలో విద్యా సంస్థల బంద్ ప్రశాంతంగా ముగిసింది. విద్యార్థులు తరగతులు బహిష్కరించారు. ఈ సందర్భంగా పలు విద్యార్థి సంఘాలు కృష్ణా కాలేజీ, మహిళా డిగ్రీ కళాశాలల వద్ద ర్యాలీలు నిర్వహించాయి. - విశాఖపట్నం

జల వనరుల బకాయిలు రూ.389.12 కోట్లు

- ఉత్తరాంధ్ర చీఫ్ ఇంజనీర్ ఎస్.సుగుణాకరరావు
- ప్రభుత్వానికి నివేదిక
- కాలువల నిర్వహణ కోసం రూ.20 కోట్లతో ప్రతిపాదనలు
- ఈ ఏడాది ఖరీఫ్‌లో 6.18 లక్షల ఎకరాలకు సాగునీరు



సీఈ సుగుణాకరరావు

విశాఖపట్నం, జూలై 4 (ఆంధ్రజ్యోతి): ఉత్తరాంధ్ర జిల్లాల్లో గడచిన రెండు, మూడేళ్లలో జల వనరుల శాఖ ద్వారా చేపట్టిన పనులకు సంబంధించి రూ. 389.12 కోట్ల బకాయిలు ఉన్నట్టు నార్త్ కోస్టల్ చీఫ్ ఇంజనీర్ ఎస్.సుగుణాకరరావు పేర్కొన్నారు. గురువారం తన కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఇప్పటికే ... మిగతా 6వ పేజీలో

రథయాత్రకు సన్నద్ధం

- వార్త I పేజీలో

ప్రజా నోటీసు

"రీ సస్టైనబిలిటీ లిమిటెడ్", అను మా సంస్థ, రిజిస్టర్డ్ కార్పొరేట్ కార్యాలయంను 11బి, 11 వ అంతస్తు ఆరో రియాలిటీ గెలాక్సీ, హైటెక్, సిటీ రోడ్, గచ్చిబౌలి, హైదరాబాద్, తెలంగాణ -500081 నందు కలిగి ఉన్నది. మాకు, పారిశ్రామిక వ్యర్థాల శుద్ధి, నిల్వ మరియు నిర్మూలన (ల్యాండ్ ఫిల్ మాత్రమే) కేంద్రము సర్వే నంబర్ 116, తాడి గ్రామం, పరవాడ మండలం, అనకాపల్లి జిల్లా, ఆంధ్రప్రదేశ్ నందు ఏర్పాటు చేయుటకు MoEF&CC ద్వారా పర్యావరణ అనుమతి (ఈసీ) 28.06.2024 తేదీతో లభించినది. ఈసీ కాపీ MoEF&CC కార్యాలయంలో అందుబాటులో ఉంది మరియు వెబ్‌సైట్ https://parivesh.nic.in నుండి కూడా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు

సంతకం/-
బిజినెస్ హెడ్- IWM & BMW
తేదీ: 04.07.2024

'చేపల బజారుకు విద్యుత్ సౌకర్యం కల్పిస్తాం'

పూర్ణామార్కెట్, జూలై 4: గ్రేటర్ 35 వార్డు పరిధిలోని చేపల బజారుకు విద్యుత్ సౌకర్యం కల్పిస్తామని టీడీపీ దక్షిణ ఇన్‌చార్జి సీతంరాజు సుధాకర్ హామీ ఇచ్చారు. చేపల బజారును ఆయన పార్టీ వార్డు నాయకులతో కలసి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా మహిళా వ్యాపారులు మాట్లాడుతూ వైసీపీ ఐదేళ్ల పాలనలో ఎటువంటి అభివృద్ధి జరగలేదన్నారు. విద్యుత్ సౌకర్యం కూడా కల్పించలేదని వాపోయారు. చీకట్లో వ్యాపారాలు సాగడం లేదన్నారు. దీంతో ఆయన అధికారులతో మాట్లాడి విద్యుత్ సౌకర్యం కల్పిస్తామన్నారు. కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు పాల్గొన్నారు.

కనకమహాలక్ష్మికి క్షీరాభిషేకం

పూర్ణామార్కెట్, జూలై 4: వన్‌టౌన్ బురుజుపేటలోని కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయం లో గురువారం ఉదయం క్షీరాభిషేకం నిర్వహించారు. అనంతరం అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. అధికారులు ఏర్పాట్లు చేశారు.

TO-LET
READY FOR OCCUPATION
Ground Floor, 1800 Sft. with Strong Room and 300 Sft. with Showroom Building available for Rent at Womens College Road, SRIKAKULAM.
Contact: 9494589889








అల్లూరి విగ్రహానికి పూలమాల వేస్తున్న టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మహ్మద్ నజీర్


అల్లూరి సీతారామరాజు చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న వాకర్స్ సభ్యులు

అల్లూరి స్ఫూర్తితో ముందుకు సాగాలి

» టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మహ్మద్ నజీర్

సీతమ్మధార, జూలై 4: స్వాతంత్ర్యం కోసం తన ప్రాణాలను అర్పించిన మహనీయుడు అల్లూరి సీతారామరాజును యువత స్ఫూర్తిగా తీసుకోవాలని, పోరాట స్ఫూర్తితో ముందుకు నడవాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మహ్మద్ నజీర్ పేర్కొన్నారు. అల్లూరి సీతారామరాజు 127వ జయంతిని పురస్కరించుకొని సీతమ్మధారలో గల అల్లూరి సీతమ్మరామారాజు కూడలిలో గల అల్లూరి విగ్రహానికి నజీర్, బీజేపీ నేత సునిల్ అగర్వాల్ తదితరులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు నమ్మి రవికుమార్, గొంప ధర్మారావు, పీవీ వసంతరావు, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

పూర్ణామార్కెట్: స్వాత్రంత్య పోరాటంలో బ్రిటిష్ వారిని ఎదురించి నిలిచిన పోరాట యోధుడు అల్లూరి సీతారామరాజును ఆదర్శంగా తీసుకోవాలని 35వవార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు పేర్కొన్నారు. అల్లూరి జయంతిని పురస్కరించుకొని గురువారం దుర్గాలమ్మ గుడిప్రాంతంలో ఉన్న అల్లూరి సీతారామరాజు విగ్రహానికి టీడీపీ దక్షిణ ఇన్‌చార్జి సీతంరాజు సుధాకర్‌తో కలసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అల్లూరి పోరాట పటిమను వివరంచారు. పార్టీ నాయకులు బొచ్చారామిరెడ్డి, కూటమి నేతలు పాల్గొన్నారు.


నివాళి అర్పిస్తున్న గుంటూరు వెంకట నరసింహారావు

మురళీనగర్: మురళీనగర్ వాకర్స్‌క్లబ్‌లో గురువారం అల్లూరి. 127వ జయంతి వేడుకలు జరిగాయి. క్లబ్ అధ్యక్షుడు పల్లా చంద్రమౌళి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో క్లబ్ పూర్వ అధ్యక్షులు ఎన్.బుచ్చయ్య చౌదరి, ఉపాధ్యక్షులు ఏవీసుబ్బారావు, కార్యదర్శి పి.చెల్వరాజు, కమిటీ సభ్యులు అతిథులు పాల్గొన్నారు. వాకర్స్‌క్లబ్‌లోని కళావేదిక వద్ద అల్లూరి చిత్ర పటానికి పూలమాలలతో నివాళులర్పించిన సభ్యులు అల్లూరి సీతారామరాజు పోరాటాన్ని శ్లాఘించారు. భోగాపురం ఎయిర్‌పోర్టుకు అల్లూరి పేరుపెట్టే ప్రతిపాదన ఆహ్వానించదగ్గ పరిణామమన్నారు.

సీతమ్మధార: పార్లమెంట్ ఆవరణలో అల్లూరి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని విశాఖ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ గుంటూరు వెంకట నరసింహారావు విజ్ఞప్తి చేశారు. సీతమ్మధార కూడలిలో గల అల్లూరి విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కొండబాబు, సతీష్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు. అర్బన్ తహసీల్దార్ శ్రీరామమూర్తి సీతమ్మధార కూడలిలో గల అల్లూరి విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

పల్లాను కలిసిన గండి బాబ్జీ

సీతమ్మధార, జూలై 4: తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావును పార్టీ జిల్లా అధ్యక్షుడు గండి బాబ్జీ, ఉత్తర నియోజకవర్గం పార్టీ ఇన్‌చార్జి వెల్లంకి భరత్ గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పల్లాకు పుష్పగుచ్ఛం ఇచ్చి, శాలువా కప్పి సత్కరించారు. అనంతరం స్థానిక రాజకీయ, సామాజిక పరిస్థితులపై చర్చించారు.


టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్‌కి పుష్పగుచ్ఛం అందజేస్తున్న గండి బాబ్జీ

అన్న క్యాంటీన్ పనుల పరిశీలన

జగదాంబకూడలి, జూలై 4: పాత బస్‌స్టాండ్ వద్ద అన్న క్యాంటీన్ ఏర్పాటు కోసం జరుగుతున్న పనులను దక్షిణ టీడీపీ ఇన్‌చార్జి సీతంరాజు సుధాకర్ గురువారం పరిశీలించారు. ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం, పాత బస్టాండ్ వద్ద అన్నక్యాంటీన్ ఏర్పాటు కోసం జీవీఎంసీ అధికారులు చేపట్టిన ఆధునికీకరణ పనులు, అన్నక్యాంటీన్ డిజైన్ దెబ్బతినకుండా ఉండేలా పనులు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. ఇక్కడ సచివాలయం స్థానంలో అన్నక్యాంటీన్ ఏర్పాటుకు అధికారులు చర్యలు తీసుకున్నారు. పేదల ఆకలి తీర్చాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఏర్పాటు చేసిన అన్నక్యాంటీన్లు తిరిగి నియోజకవర్గంలో అందుబాటులోకి రానున్నాయన్నారు. కేజీహెచ్ టర్నర్ చౌల్ట్రీ వద్ద ఏర్పాటైన అన్నక్యాంటీన్లు ఆధునికీకరణ పనులు ముగిసిన వెంటనే ప్రారంభమవుతాయన్నారు. పేద, బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి, పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్టీఆర్ పేరుమీద అన్నక్యాంటీన్లు తిరిగి ఏర్పాటు చేయడం గొప్పవిషయం అన్నారు. గతంలో అన్నక్యాంటీన్ డిజైన్ మాదిరిగానే రూపకల్పన చేస్తున్నట్లు పేర్కొనారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బొచ్చారాము, కార్పొరేటర్ విల్లూరి భాస్కర్, డొకర రమణ, జనసేన ప్రతినిధులు పాల్గొన్నారు.


వెలంపేటలో అన్నక్యాంటీన్ పనులు పరిశీలిస్తున్న సీతంరాజు సుధాకర్, తదితరులు

'అగ్రి గోల్డ్ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి'

జ్ఞానాపురం, జూలై 4: అగ్రిగోల్డ్ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు ముప్పాళ్ల నాగేశ్వరరావు కోరారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం సీపీఐ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు ఈవీ నాయుడు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడారు. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు, ఎంపీలకు అగ్రిగోల్డ్ సమస్యలపై వినతిపత్రాలు అందజేయాలని సూచించారు. కార్యక్రమంలో లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జీ, అచ్యుతరావు,పైడిరాజు, నరసింహులు, జయసింహ, గోవింద తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న నాగేశ్వరరావు

రక్తదానానికి యువత ముందుకురావాలి

సీతమ్మధార, జూలై 4: రక్తదానం చేయడానికి ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా ముందుకు రావాలని బీజేపీ నాయకులు శ్యామలదీపిక, సునిల్ అగర్వాల్ కోరారు. సీతమ్మధార ఎస్ఏఎస్ పాఠశాల వెనుక రోడ్డులో ట్రెండ్స్ 47 ఆధ్వర్యంలో గురువారం రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. యువత, పోలీసులు, రక్తదానం చేశారు. నిర్వాహకుడు చరణ్‌ను అభినందించారు. తన సెలూన్ ద్వారా పేద పిల్లలను, వృద్ధులు, వికాలంగులకు, మానసిక రోగులకు ఉచితంగా హెయిర్ కటింగ్ చేస్తూ స్ఫూర్తిగా నిలిచారన్నారు.


శిబిరంలో పాల్గొన్న బీజేపీ నేతలు శ్యామల, అగర్వాల్

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

అక్కయ్యపాలెం, జూలై 4: గ్రేటర్ 42వ వార్డు రైల్వేన్యూకాలనీ షిర్డీ సాయిధ్యాన మందిరంలో గురువారం ఆర్కే హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. వంద మంది భక్తులకు బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు నూకల శేషగిరిరావు, ఆస్పత్రి సిబ్బంది గౌరినాయుడు, చంటి, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతకు ప్రజలు సహకరించాలి


అవగాహన కల్పిస్తున్న కార్పొరేటర్ వీరారావు

అక్కయ్యపాలెం, జూలై 4: పరిసరాల పరిశుభ్రతకు ప్రజలంతా సహకరించాలని 27వ వార్డు కార్పొరేటర్ గొలగాని వీరారావు సూచించారు. జీవీఎంసీ ప్రాథమిక పాఠశాలలో గురువారం శానిటరీ ఇన్‌స్పెక్టర్ కృష్ణ ఆధ్వర్యంలో స్వచ్ఛ సర్వేక్షణ్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవీఎంసీ సిబ్బంది డస్ట్‌బిన్లను సరఫరా చేశారని, వాటిలో వేర్వేరుగా తడి, పొడి, హానికర వ్యర్థాలను వేసి పారిశుధ్య కార్మికులకు అందజేయాలన్నారు. దీంతో డంపింగ్ యార్డుల్లో గ్రేడింగ్ చేయడం సులభమవుతుందన్నారు. సింగిల్ యూజ్ పాలిథిన్ కవర్లను వాడితే అనారోగ్య సమస్యలు తలెత్తుతాయన్నారు. కార్యక్రమంలో జోన్-3 ఏఎంహెచ్‌వో ప్రసాదరావు, అల్లూరి సత్యనారాయణరెడ్డి, లక్ష్మీ శివప్రసాద్, మాధురి, సత్యవతి, లక్ష్మణ్, సత్యనారాయణ, ఆశిష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

డాబాగార్డెన్స్: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని బీజేపీ దక్షిణ కన్వీనర్ అత్తిలి శంకరరావు పిలుపునిచ్చారు. లలితాకాలనీ పార్కులో గురువారం 'అమ్మపేరుతో ఒక మొక్క (ఏక్ పేడ్ మా కే నామ్) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మొక్కలను నాటారు. అనంతరం మాట్లాడుతూ యువత పెద్ద ఎత్తున మొక్కలు నాటడం ద్వారా కాలుష్యాన్ని నివారించవచ్చునన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు వానపల్లి గాయత్రి ఫణికుమారి, సారిపల్లి మహేశ్, బీజేపీ నాయకులు విల్లూరి మోహనరావు, అల్‌భట్, జనసేన నేతలు రూప, శ్రీనివాస్, గోపి, విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


మొక్కలు నాటుతున్న శంకరరావు, తదితరులు


స్వచ్ఛసర్వేక్షణ్‌పై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

పరిశుభ్రతపై అవగాహన అవసరం

డాబాగార్డెన్స్: విద్యార్థి దశ నుంచే పరిశుభ్రతపై అవగాహన పెంచుకోవాలని 31వ వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఎం.కామేశ్వరరెడ్డి, ఆర్‌బీఎంయుపీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు హనుమంతు ప్రభాకరరావు అన్నారు. ఆర్‌బీఎంయుపీ పాఠశాలలో గురువారం స్వచ్ఛసర్వేక్షణ్‌పై అవగాహన కల్పించారు. తడి, పొడి చెత్త, డెంగ్యూ తదితర అంశాలపై వివరించారు. చేతులు తరచూ శుభ్రం చేసుకోవాలని, నీరు నిల్వ ఉండకూడదని తెలిపారు. అనంతరం పరిసరాలను పరిశుభ్రం చేశారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

CLASSIFIEDS

EDUCATION
DISTANCE EDUCATION
★ Degree, B.Tech., MBA, Diploma, B.Ed., Pharmacy మరియు ఇతర కోర్సులలో అడ్మిషన్స్. పాస్ గ్యారంటీ కలదు. రెగ్యులర్ మరియు డిస్టెన్స్ మోడ్. సంప్ర॥ 7997296796
AJV_192555

PLOT FOR SALE
★ SK Builders & Developers Beach Aero City. VMRDA Approved Plots. L.P. No.37/2023. భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌కి అతి చేరువలో మరియు బీచ్‌కి ఆనుకొని 150 అ॥ రోడ్ ఫేసింగ్ * ఫ్యామిలీతో ఫారస్ ట్రిప్ * ఈ ఆఫర్ కొద్ది రోజులు మాత్రమే. బ్యాంక్ లోన్ సదుపాయం. సంప్ర॥ 9885535454
AJV_192970

For Advertisement Contact :
9963231176
9966165093

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చేర్పించాలి

» రాంజీ ఎస్టేట్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల ఇంటింటి ప్రచారం



ర్యాలీ నిర్వహిస్తున్న పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు

కంచరపాలెం, జూలై 4: ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని జీవీఎంసీ రాంజీ ఎస్టేట్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్.దొరబాబు పేర్కొన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి గురువారం విద్యా ప్రవేశం ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని అర్హతలున్న ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని, ప్రభుత్వం ఉచితంగా పుస్తకాలు, యూనిఫాం తదితర వస్తువులు అందిస్తోందన్నారు. ఎలాంటి ఫీజులు చెల్లించనవసరం లేదని, పైగా మధ్యాహ్న భోజనం కూడా పెడతామన్నారు. పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పిస్తే వారిని ఉత్తంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. ఇందులో భాగంగా యాంటీ డ్రగ్స్‌పై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సూర్య ప్రభ, త్రినాథ్, కృష్ణవేణి, రజని, ఎస్ఎంసీ ఛైర్మన్ నళిని పాల్గొన్నారు.

7న జిల్లా స్థాయి చదరంగం పోటీలు

విశాఖపట్నం (స్పోర్ట్సు), జూలై 4: ఆల్ వైజాగ్ చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 7న జిల్లా స్థాయి అండర్-11 బాల, బాలికల చెస్ పోటీలు, జిల్లా జట్టు ఎంపికలు జరుగుతాయని సంఘం కార్యదర్శి మణికంఠరావు తెలిపారు. బుల్లయ్య కాలేజీలో జరిగే టోర్నీలో పాల్గొనేందుకు జనవరి ఒకటి, 2013న లేదా ఆ తర్వాత పుట్టినవారై ఉండాలని స్పష్టం చేశారు. తొలి రెండు స్థానాల్లో నిలిచినవారు ఈనెల 27 నుంచి పశ్చిమ గోదావరిలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. ఆసక్తి గలవారు 9848460137, 8977161226 నంబర్లలో సంప్రదించాలన్నారు.

'కార్మిక హక్కుల రక్షణకు పోరాటం'

డాబాగార్డెన్స్, జూలై 4: కార్మిక హక్కుల పరిరక్షణకు అల్లూరి స్ఫూర్తితో పోరాటాలు చేస్తామని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్కేఎస్వీ కుమార్ పేర్కొన్నారు. అల్లూరి జయంతి సందర్భంగా డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా సీఐటీయూ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. బి.లక్ష్మీనారాయణ, ఈస్ట్ ఏసీపీ జయరాంప్రసాద్, లైన్స్ బ్లడ్ బ్యాంక్ ఛైర్మన్ దుర్గాప్రసాద్ తదితరులు హాజరయ్యారు. అనంరం రక్తదానం చేసిన వారిని అతిథులు అభినందించారు.

హాకర్స్ జోన్‌లో దుకాణాలు కేటాయించండి

» మంత్రి లోకేశ్‌కు తోపుడు బండ్ల సంక్షేమ సంఘం వినతి


మంత్రి లోకేశ్‌కు వినతిపత్రం ఇస్తున్న సభ్యులు

మహారాణిపేట, జూలై 4: ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద నిర్మించిన హాకర్స్ జోన్‌ను ఉడా అధికారులు కమర్షియల్ కాంప్లెక్స్‌గా మార్చి చిరు వ్యాపారులకు అన్యాయం చేశారని, న్యాయం చేయాలని నగరంలోని ఆహార తోపుడు బండ్ల సంక్షేమ సంఘం అధ్యక్షుడు దాకమర్రి బాలాజీ మంత్రి నారా లోకేశ్‌ను కోరారు. మంగళగిరిలో గురువారం మంత్రిని కలిసి వినతిపత్రాన్ని అందించారు. గతంలో ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద చిరు వ్యాపారాలు సాగించేవారమని, టీడీపీ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఇక్కడ హాకర్స్ జోన్ పేరుతో దుకాణాలు నిర్మించారన్నారు. ఇక్కడ వ్యాపారం చేసుకునే వారికే తక్కువ అద్దెకు కేటాయిస్తామని జీవీఎంసీ అధికారులు చెప్పినా, ఒక్కో దుకాణానికి రూ.18,500 అద్దెగా నిర్ణయించారన్నారు. చిరువ్యాపారాలతో కుటుంబాలను సాకుతున్న తాము అంత మొత్తం చెల్లించలేమని, తక్కువ అద్దెకు దుకాణాలు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని వినతిప్రతం సమర్పించారు.

సీఎస్ఈనే...

... 5వ పేజీ తరువాయి

రూ.10 లక్షల నుంచి రూ.11 లక్షలు అవుతుందని గాజువాకకు చెందిన దాసరి సురేంద్ర అనే పేరెంట్ వెల్లడించారు. పొరుగు జిల్లాలో ప్రముఖ కళాశాలలో మెకానికల్ ఇంజనీరింగ్‌లో సీటుకు రెండు లక్షలు డొనేషన్ చెల్లించామని తగరపువలసకు చెందిన వెంకట్ అనే పేరెంట్ వివరించారు. ప్రభుత్వం నిర్దేశించిన ఫీజులు మాత్రమే తీసుకుని సీట్లు కేటాయించాలన్న నిబంధనను ఏ ఒక్క కళాశాల యాజమాన్యం పాటించడం లేదని పలువురు తల్లిదండ్రులు చెబుతున్నారు. ఇంజనీరింగ్‌లో కంప్యూటర్ సైన్స్ కాకుండా మిగిలిన బ్రాంచీలకు పెద్దగా డిమాండ్ ఉండడం లేదు. ఏయూలో మాత్రం కంప్యూటర్ సైన్స్ తరువాత మిగిలిన బ్రాంచీల్లో చేరేందుకు విద్యార్థులు వెబ్‌ఆప్షన్లు ఇస్తున్నారు. కంప్యూటర్ సైన్స్ కాకుండా ఇతర బ్రాంచీల విద్యార్థులు క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో ఐటీ రంగంలో ఉద్యోగం పొందాలంటే కంప్యూటర్ సంబంధిత కోర్సులు చేయాల్సిందేనని ఐటీ కన్సల్టెంట్ నిపుణుడు నరసింహారావు వ్యాఖ్యానించారు. ఐటీ రంగంలోనే భారీ ఉద్యోగాలు ఉన్నందున ఎక్కువ మంది కంప్యూటర్ సైన్స్ కోర్సుల్లో చేరుతున్నారని, ఈ ట్రెండ్ రెండున్నర దశాబ్దాల నుంచి కొనసాగుతుందన్నారు. గడచిన రెండు, మూడేళ్ల నుంచి కంప్యూటర్ సైన్స్‌తో పాటు అందులో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషీన్ లెర్నింగ్, డేటాసైన్స్ కోర్సులు వచ్చాయన్నారు.

ఎక్కువ ఉద్యోగాలతోనే కంప్యూటర్ సైన్స్‌పై ఆసక్తి

ఆచార్య వెంకటరావు, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి, ఏయూ ఇంజనీరింగ్ కళాశాల

ఎప్పటి మాదిరిగానే ఈ ఏడాది కూడా కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్‌లో ప్రవేశాలకు విద్యార్థులు, తల్లిదండ్రులు మొగ్గుచూపుతున్నారు. పేరున్న కళాశాలల్లో సీటు కోసం లక్షలు వెచ్చిస్తున్నారు. ప్రస్తుతం ఐటీలో కొంత స్లంప్ ఉన్నా...ఇప్పటికీ ఈ రంగంలోనే ఎక్కువ ఉద్యోగాలు దొరుతుతున్నాయి. తొలుత తక్కువ ప్యాకేజీతో చేరినా తరువాత అనుభవం, కొత్త కోర్సులు నేర్చుకుంటే మంచి భవిష్యత్తు ఉంటోంది. ఇంజనీరింగ్‌లో చేరే విద్యార్థులు కొత్త అంశాలను నేర్చుకునే దిశగా ప్రయత్నించి పోటీతత్వం అలవర్చుకుంటే బ్రాంచి ఏదైనా పర్వాలేదు.

సమస్యల బందిఖానా

... 5వ పేజీ తరువాయి

తగ్గుతూ వస్తోంది. యుద్ధప్రాతిపదికన కానిస్టేబుళ్ల నియామకం జరగాల్సి ఉంది.

జిల్లా జైలు కోసం ప్రతిపాదనలు

ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో జిల్లా జైలు కట్టాలని జైళ్ల శాఖ నిర్ణయించినా, ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో జిల్లా జైలు నిర్మిస్తే కేంద్ర కారాగారంలో రద్దీ తగ్గుతుందని అధికారుల భావన. ఆ మేరకు అక్కడ జైలు నిర్మించాలని, అందుకోసం కొంత స్థలం కేటాయించాలని కోరినా ప్రభుత్వం స్పందించలేదు. కనీసం కేంద్ర కారాగారం అయినా విస్తరించి, కొత్తగా బ్లాకులు నిర్మించాల్సి ఉన్నా, ఆ దిశగా ఎలాంటి చర్యలూ తీసుకోలేదు.

హోం మంత్రికి నివేదించాం

కిషోర్‌కుమార్, పర్యవేక్షణాధికారి, కేంద్ర కారాగారం, విశాఖపట్నం

రెండు రోజుల క్రితం కేంద్ర కారాగారాన్ని సందర్శించిన హోం మంత్రికి ఇక్కడి పరిస్థితులను వివరించాం. క్షమాభిక్ష అంశంతో పాటు, కారాగారంలో ఖైదీల సంఖ్య పెరిగిన విషయం, సిబ్బంది కొరత వంటివి ఆమె దృష్టికి తీసుకువెళ్లాం. కారాగారాల సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కొద్దిరోజుల్లోనే సమస్యలు తొలగిపోవచ్చు.

మత్స్యకార బోట్లకు ట్రాన్స్‌పాండర్లు

... 5వ పేజీ తరువాయి

వినిపిస్తున్నాయి. మత్స్యకారుల సంక్షేమం, భద్రత కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొత్త తరహా ప్రయత్నాలు చేస్తుంటే వాటికి వారు సహకరించడం లేదనే వాదన కూడా వినిపిస్తోంది.

వారు తొలగించేశారు

హార్బర్‌లో ఐదు బోట్లకు ట్రాన్స్‌పాండర్లను అమర్చాం. కానీ వాటిని వారు ఉపయోగించడం లేదు. రెండు, మూడు సార్లు చెప్పి చూశాం. అయినా ప్రయోజనం లేదు. వేరే బోట్లకు అమర్చే యోచన చేస్తున్నాం. **- విజయకృష్ణ, జేడీ, మత్స్య శాఖ**

ఖాకీ వసూల్

... 5వ పేజీ తరువాయి

పోలీసులు సెక్షన్ 338 కింద కేసు నమోదుచేశారు. సదరు సంస్థ కూడా గాయపడిన వారిని ఒక కార్పొరేట్ ఆస్పత్రిలో చేర్పించి వైద్యం చేయించింది. దీనికోసం రూ.20 లక్షల వరకూ ఖర్చయినట్టు సమాచారం. కానీ ఆ సంస్థ ప్రతినిధిని సదరు అధికారి తన కార్యాలయానికి పిలిపించుకుని రూ.20 లక్షలు డిమాండ్ చేసినట్టు సమాచారం. సాధారణంగా గాయాలైన కేసులో రూ.50 వేలు కాదంటే రూ.లక్ష వరకూ పోలీసులు అడగడం సహజమని...అంతభారీ మొత్తం అడగమేమిటని, సదరు అధికారి నియమించుకున్న ఇద్దరు కానిస్టేబుళ్ల వద్ద సంస్థ ప్రతినిధులు వాపోయినట్టు పోలీస్ సిబ్బందే పేర్కొంటున్నారు. తర్వాత ఎంతకి సెటిల్ చేసుకున్నారనేది తమకు తెలియనివ్వలేదని సంబంధిత స్టేషన్ సిబ్బంది చెబుతున్నారు. అదేవిధంగా నగరంలో రేషన్ బియ్యం తరలించే ఎండీయూ వాహనాల యూనియన్ నేతను బెదిరించి నెలవారీ మామూళ్లు తీసుకుంటున్నట్టు సదరు అధికారిపై ఆరోపణలు ఉన్నాయి. తన పరిధిలోని ఒక పోలీస్ స్టేషన్‌కు చీటింగ్ అభియోగంపై ఫిర్యాదు వస్తే...ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తిని పిలిచి తన కార్యాలయంలో నిర్బంధించారు. తనదైన శైలిలో బూతులతో బెదిరించారు. తాను తప్పుచేయలేదని అతను మొత్తుకున్నాసరే...భారీగా లాభాలు పొందావని చెప్పి రూ.లక్షలు వసూలు చేసినట్టు ఆరోపణలు ఉన్నాయి. ఆయన వ్యవహారశైలిపై గతంలో సీపీలుగా పనిచేసిన వారికి కొంతమంది ఫిర్యాదులు చేసినప్పటికీ ఎందుచేతనో చర్యలు మాత్రం తీసుకోలేకపోయారు. కొత్త సీపీ బాధ్యతలు చేపట్టడంతో సదరు అధికారి ఆగడాలకు అడ్డుకట్ట పడుతుందని సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులు, సిబ్బంది ఆశాభావం వ్యక్తంచేస్తున్నారు.

జల వనరుల బకాయిలు రూ.389.12 కోట్లు

... 5వ పేజీ తరువాయి

రూ.121.12 కోట్ల బిల్లులు సీఎఫ్ఎంఎస్‌కు అప్‌లోడ్ చేశామన్నారు. మరో రూ.29.09 కోట్ల బిల్లులు సిద్ధం చేశామన్నారు. ఇంకా రూ.238.89 కోట్ల విలువైన పనులు పూర్తికాగా వాటి వివరాలు ఎంబుక్‌లో నమోదుచేయాల్సి ఉందన్నారు. ఉత్తరాంధ్రలో భారీ, మధ్య తరహా ప్రాజెక్టులు 18 ఉన్నాయని, వీటిలో వంశధార ప్రాజెక్టు నిర్వహణ, అత్యవసర పనులు చేపట్టేందుకు రూ.25 కోట్లు, తారకరామా ప్రాజెక్టుకు రూ.20 కోట్లు, మూడు జిల్లాల్లో జపాన్ నిధులతో చేపట్టిన పనులకు సంబంధించి రూ.35 కోట్లు బిల్లులు విడుదల చేయాల్సి ఉందన్నారు. ఇంకా మహేంద్రతనయా ఆఫ్‌షోర్ ప్రాజెక్టు కోసం రూ.35 కోట్లతో పనులు పూర్తిచేయగా, వాటిలో రూ.20.34 కోట్ల బిల్లులు అప్‌లోడ్ చేశామన్నారు. నదుల వరద కట్టల మరమ్మతుల కోసం రూ.51 కోట్లు వెచ్చించగా రూ.17 కోట్లు, తాటిపూడి ప్రాజెక్టు కింద రూ.17.6 కోట్ల పనులకు బిల్లులు అప్‌లోడ్ చేశామని వివరించారు. ఇటీవల జల వనరుల శాఖా మంత్రి సమీక్షలో బకాయిల వివరాలు ఇవ్వాలని ఆదేశించడంతో ఉత్తరాంధ్ర ప్రాజెక్టులకు చెల్లించాల్సిన బిల్లులపై నివేదిక రూపొందించి అందజేశామన్నారు.

ఇదిలావుండగా ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో ఉత్తరాంధ్రలో 6.18 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలని ప్రతిపాదించామన్నారు. తోటపల్లి ప్రాజెక్టు కింద పాత ఆయకట్టు 64 వేల ఎకరాలతోపాటు కొత్తగా తవ్విన కాలువల ద్వారా 84 వేల ఎకరాలకు నీరు విడుదల చేశామన్నారు. ఇంకా వంశధార, తాటిపూడి ప్రాజెక్టుల కింద ఆయకట్టుకు నీరు విడుదల చేశామన్నారు. కాగా, ప్రాజెక్టుల కింద కాలువల నిర్వహణ కోసం ఈ ఏడాది రూ.20 కోట్లు అవసరమని ప్రతిపాదించామన్నారు. ఇంకా నదులు, కాలువల గట్టు పటిష్టం చేయడం, గండ్లు పూడ్చడం, నిర్వహణకు నిధులు అవసరమని కోరినట్టు సీఈ సుగుణాకరరావు తెలిపారు. కాలువల పర్యవేక్షణకు 728 మంది లస్కర్లను తాత్కాలిక ప్రాతిపదికన నియమిస్తామన్నారు.



స్వామివారి సన్నిధిలో పల్లా శ్రీనివాసరావు, తదితరులు

వైభవంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు

కూర్మన్నపాలెం, జూలై 4: జీవీఎంసీ 88వ వార్డు వైజాగ్ ప్రొఫైల్స్ గ్రీన్‌సిటీలో శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా గురువారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అర్చన, సువర్ణోత్సవం, మహా పూర్ణాహుతి, అభిషేకం, చక్రస్నానాన్ని అర్చకులు నిర్వహించారు. సాయంత్రం హనుమంతుని వాహనంపై స్వామివారిని ఊరేగించాక పుష్పార్చన, నీరాజన మంత్రపుష్పాలను సమర్పించారు. కాగా వేంకటేశ్వర స్వామివారిని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆయనకు వైజాగ్ ప్రొఫైల్స్ ప్రతినిధులు ఘనంగా స్వాగతం పలికారు. శుక్రవారం ఆలయం వద్ద అన్నసమారాధన చేపట్టనున్నట్టు వైజాగ్ ప్రొఫైల్స్ ఎండీ బండి సురేశ్‌కుమార్ తెలిపారు. కార్యక్రమంలో డైరెక్టర్లు వీవీ కృష్ణారావు, మోహిత్, సురేశ్, మల్లికార్జున్, పద్మజ, రాజ్యలక్ష్మి, సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ బిల్లుల చెల్లింపుపై అవగాహన

పెందుర్తి, జూలై 4: విద్యుత్ వినియోగదారులు ఇకపై బిల్లులను ఏపీఈపీడీసీఎల్ యాప్, వెబ్‌సైట్ ద్వారా మాత్రమే చెల్లించాలని ఏఈ రవి చెప్పారు. గురువారం ఆయన స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ కార్యాలయంలో ఏపీఈపీడీసీఎల్ యాప్ ద్వారా బిల్లులు ఎలా చెల్లించాలో వినియోగదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్‌బీఐ మార్గదర్శకాలు మేరకు ఫోన్ పే, గూగుల్ పే, పేటీఎం వంటి యూపీఐ యాప్‌ల ద్వారా విద్యుత్ బిల్లులు చెల్లించేటప్పుడు సాంకేతిక సమస్యలు వస్తుండడంతో నూతన విధానాన్ని అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. నూతన విధానంపై ప్రధాన కూడళ్లల్లో హోర్డింగ్‌లు, బ్యానర్లు ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తున్నామన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలివే..

గోపాలపట్నం, జూలై 4: విద్యుత్ ఫీడర్ల నిర్వహణ పనులు చేపడుతున్నందున శుక్రవారం ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు పలు ప్రాంతాలకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్టు ఏపీఈపీడీసీఎల్ జోన్-3 ఈఈ పి.శ్రీనివాసరావు తెలిపారు. ఈ కారణంగా సుసర్ల కాలనీ, ఏపీఎస్ఈబీ కాలనీ, సీతారామరాజు నగర్, బాజీ జంక్షన్, రెడ్డి వీధి, ఎస్సీ కాలనీ, విద్యానగర్, నాయుడు క్వార్టర్స్, రైల్వే స్టేషన్ రోడ్డు, గోపాలపట్నం మెయిన్ రోడ్డు ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.

విద్యా సంస్థల బంద్ విజయవంతం

పెందుర్తి, జూలై 4: మండలంలో విద్యార్థి సంఘాలు చేపట్టిన బంద్ విజయవంతమైంది. పీడీఎస్‌ఓ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రుద్రి నేతృత్వంలో నాయకులు తరలివచ్చి విద్యార్థులు తరగతులను బహిష్కరించేలా చేశారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు మధు, మహింద్ర,శ్రీధర్, కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

6న పెంపుడు కుక్కలకు ర్యాబిస్ టీకాలు

ఎన్ఏడీ జంక్షన్, జూలై 4: ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా ఈనెల 6న పెంపుడు కుక్కలకు ఉచితంగా ర్యాబిస్ టీకాలు వేయనున్నట్టు గోపాలపట్నం పశు సంవర్ధకశాఖ సహాయ సంచాలకుడు ఎ.రవికుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 89, 90, 91,92 వార్డుల పరిధిలోని కుక్కల పెంపకందారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మొక్కలు నాటడంతో పాటు పరిరక్షించాలి

పెదగంట్యాడ, జూలై 4: జీవీఎంసీ 74వ వార్డు పరిధి దయాళ్‌నగర్‌లోని షిర్డీ సాయిబాబా ఆలయ ప్రాంగణంలో అమ్మకు ఒక మొక్క పేరిట మొక్కలు నాటే కార్యక్రమాన్ని గురువారం చేపట్టారు. గాజువాక వర్తక సంఘం అధ్యక్షుడు తిప్పల నితీశ్‌రెడ్డి తమ అమ్మ పేరిట మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభించారు. బీజేపీ గాజువాక నియోజకవర్గ కన్వీనర్ కరణంరెడ్డి నరిసింగరావు నాటాక మాట్లాడుతూ అందరూ మొక్కలు నాటడంతో పాటు వాటి పరిరక్షణకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు పేర్ల సత్యారావు, నాగేశ్వరరావు, గంగరాజు, ఎన్‌వై నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

- **కల్కి :** మెలోడి, జగదాంబ, రమాదేవి, సంగం, శరత్, శ్రీరామ, శ్రీకన్య, గోకుల్, కిన్నెర, కామేశ్వరి, శ్రీవెంకటేశ్వర, శ్రీలక్ష్మీనరసింహ-1,2 (104 ఏరియా), ఊర్వశి (కంచరపాలెం), సుకన్య (గోపాలపట్నం), మోహిని, శ్రీకన్య (గాజువాక), నటరాజ్-2 (పెందుర్తి), లిఖిత (శ్రీహరిపురం), సీతారామయ్య (పరవాడ), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), అరుణ (పెదగంట్యాడ), గణేష్, సప్తగిరి (తగరపువలస)
- **మహారాజ :** రమాదేవి, తాతా (తగరపువలస), లక్ష్మీకాంత్ కాంప్లెక్స్ (గాజువాక)
- **డెస్పికెబుల్ ఎం.ఇ.4 :** శారద
- **14 :** వెంకటేశ్వర
- **ప్రభుత్వ జూనియర్ కళాశాల :** లక్ష్మీకాంత్ కాంప్లెక్స్ (గాజువాక)
- **హరోం హర :** రాములమ్మ (తగరపువలస)

రైతు బజార్‌లో ధరలు (కిలో/ రూ.ల్లో)

ఉల్లిపాయలు 37, టమాటా 42, వంకాయలు (తెలుపు) 42, వంకాయలు (నలుపు) 32, బెండకాయలు 22, పచ్చిమిర్చి 84, కాకరకాయలు 48, బీరకాయలు 40, ఆనపకాయ 18, కాలీఫ్లవర్ 40, క్యాబేజీ 34, క్యారెట్ 36, దొండకాయలు 22, బంగాళదుంపలు 32, మునక్కాడలు (కిలో) 80, అల్లం (పాతది) 145, అరటికాయ (పెద్దది)6, బరబాటి 54, ముల్లంగి 24, నిమ్మకాయలు (కిలో) 75, గోరుచిక్కుడు 52, దోసకాయలు 16, వె ల్లుల్లి (పెద్దవి) 200, కొబ్బరికాయ (పెద్దది) 23, బీన్స్ (పెన్సిల్) 124, పొటల్స్ 32, కీరదోస 32, క్యాప్సికమ్ 76, పొట్లకాయ (పెద్దది) 20, చేమదుంపలు 30, చిలగడదుంపలు 44, కంద 54, దేముడుచిక్కుడు 84, కొండఉసిరి 75, కరివేపాకు (కిలో) 35, కొత్తిమీర (పెద్ద కట్ట) 20, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 4, పాలకూర (కట్ట) 34, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 40, బూడిద గుమ్మడికాయ 28, క్యాప్రెండలం 24, మామిడి అల్లం 70, బొప్పాయి 33, జామకాయలు (కిలో) 48.

కోడిగుడ్లు (నెక్)

(వంద - రూ.లలో)

విశాఖపట్నం	550
విజయనగరం	554
శ్రీకాకుళం	554

చికెన్ ధరలు

బ్యాగ్

రైతు ధర	--	115
ఫారం ధర	--	135
విత్ స్కిన్	--	240
స్కిన్‌లెస్	--	250

మరికొన్ని సిటీ వార్తలు | పేజీ Iలో..



కొత్తపాలెం శివారు వ్యవసాయ క్షేత్రంలోకి ప్రవహిస్తున్న గెడ్డ



కొత్తపాలెం-నరవ ప్రధాన రహదారికి ఆనుకుని ప్రవహిస్తున్న గెడ్డ

గుబులు పుట్టిస్తున్న గెడ్డలు

వర్షాలు కురిస్తే బిక్కుబిక్కుమంటూ గడుపుతున్న లోతట్టు ప్రాంతాల ప్రజలు

ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శలు

గోపాలపట్నం, జూలై 4: దశాబ్దాల క్రితం సహజ సిద్ధంగా ఏర్పడిన గెడ్డలు ఆధునీకరణకు నోచుకోకపోవడంతో ప్రస్తుతం వర్షం కురిస్తే చాలు నీరు రహదారులపై ప్రవహిస్తూ లోతట్టు ప్రాంతాల ముంపునకు కారణమవుతున్నాయి. భారీ వర్షాలు కురిస్తే ఎగువ ప్రాంతాల నుంచి వచ్చే నీరు శివారు ప్రాంతంలోని లోతట్టు ప్రదేశాల్లో నిల్వ ఉండిపోతుండడంతో ముంపు భయంతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు.

దశాబ్దాలుగా ఆధునీకరణకు నోచుకోక..

గోపాలపట్నంలోని కొండవాలు ప్రాంతాల నుంచి వచ్చే గెడ్డవాగులతో పాటు నాయుడుతోట, వెంకటాపురం ప్రాంతాల మీదుగా వచ్చే గెడ్డ వాగులు కూడా 89వ వార్డు కొత్తపాలెంలోని గెడ్డలకు అనుసంధానమై ఉన్నాయి. నాలుగు దశాబ్దాల క్రితం జనావాసాలు పెద్దగా లేని రోజుల్లో ఈ గెడ్డల నుంచి కొండవాగుల నుంచి వచ్చే నీటితో పాటు కేవలం వర్షపు నీరు మాత్రమే ప్రవహించేది. అయితే కాలక్రమేణా నగరం అభివృద్ధి చెందడం, ఈ ప్రాంతంలో వేల సంఖ్యలో జనావాసాలు పెరగడంతో మురుగు నీటి కాలువలను ఈ గెడ్డలకు అనుసంధానం చేశారు. దీంతో ఈ గెడ్డలన్నీ ఇప్పుడు మురుగు నీటి కాలువలుగా మారాయి. అయితే ఏళ్లు గడుస్తున్నా గెడ్డల ఆధునీకరణ పనులు జరగకపోవడంతో వాటి నుంచి వచ్చే నీరు సజావుగా ప్రవహించే మార్గం లేక లోతట్టు ప్రాంతాలు ముంపునకు గురవుతున్నాయి.

వానొస్తే లోతట్టు ప్రాంతాల్లో ముంపే..

గోపాలపట్నం కొండవాలు ప్రాంతాల నుంచి శ్రీరామ్‌నగర్, ప్రశాంతినగర్, నాగేంద్రకాలనీ మీదుగా కొత్తపాలెం గ్రామానికి ఓ ప్రధాన గెడ్డ చేరుతుంది. అదే విధంగా నాయుడుతోట, ఆర్‌ఆర్ వెంకటాపురం, వెంకటాపురం మీదుగా కొత్తపాలెం శివారుకు ఓ గెడ్డ చేరుతుంది. వీటి నుంచి ప్రవహించే నీరు కొత్తపాలెం శివారు నుంచి షీలానగర్ సమీపంలో ప్రధాన గెడ్డ నుంచి డాక్‌యార్డు వద్ద సముద్రంలోకి నీరు చేరుతుంది. అయితే కొత్తపాలెం వద్ద అనుసంధానమయ్యే గెడ్డలు ఆధునీకరణకు నోచుకోకపోవడంతో వర్షపు నీటితో పాటు మురుగు నీరు వ్యవసాయ క్షేత్రాల్లోకి పెద్దఎత్తున చేరి ముంపునకు గురవుతున్నాయి. దీంతో వర్షం కురిస్తే చాలు కొత్తపాలెం గ్రామ శివారులోని నరవ వెళ్లే ప్రధాన రహదారి ముంపునకు గురై రాకపోకలు సాగించడానికి ప్రజలు ఇబ్బందులు పడే దుస్థితి నెలకొంది. కాగా భారీ వర్షాల సమయంలో ప్రజాప్రతినిధులు, అధికారులు ఇక్కడకు వచ్చి ముంపునకు గురైన ప్రాంతాలను పరిశీలించి వెళ్లడమే తప్ప నివారణ చర్యలు చేపట్టడం లేదని స్థానికులు విమర్శలు గుప్పిస్తున్నారు. ఎప్పుడు భారీ వర్షాలు కురిసినా తాము బిక్కుబిక్కుమంటూ గడపాల్సి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి గెడ్డల ఆధునీకరణపై పటిష్ట చర్యలు చేపట్టాలని శివారు ప్రాంత ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

శ్రీహరిపురం గెడ్డ సమస్యకు మోక్షమెప్పుడో..

మల్కాపురం: శ్రీహరిపురం గెడ్డ సమస్య ఎప్పుడు పరిష్కారం అవుతుందోనని స్థానికులు ఎదురుచూస్తున్నారు. ఈ గెడ్డ ద్వారా దిగువ ప్రాంతానికి నీరు సజావుగా పారకుండా హెచ్‌పీసీఎల్, కోరమాండల్ యాజమాన్యాలు బ్రేక్‌లు వేస్తున్నాయి. దీంతో నీటితో పాటు వ్యర్థాలు గెడ్డలో ఎక్కడికక్కడ నిలిచిపోతుందని, వర్షాల సమయంలో లోతట్టు ప్రాంతాల్లోకి మురుగు నీరు వచ్చేస్తుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శ్రీహరిపురం ఎగువ ప్రాంతంలో సుమారు 30 కాలనీలు ఉన్నాయి. ఆయా ప్రాంతాల నుంచి వచ్చే వాడుక నీరంతా శ్రీహరిపురం గెడ్డ నుంచి గుల్లపాలెం, రామ్‌నగర్ ప్రాంతాలకు ఆనుకుని ఉన్న గెడ్డ ద్వారా హెచ్‌పీసీఎల్, కోరమాండల్ కంపెనీల లోపల ఉన్న గెడ్డలో కలిసి.. అక్కడి నుంచి సముద్రంలో కలుస్తుంది. అయితే గెడ్డ మార్గం గుండా తమ కంపెనీల్లోకి దొంగలెవరూ ప్రవేశించకుండా ఉండేందుకు ఇనుప గ్రిల్స్‌ను వేశారు. దీంతో ఆ గ్రిల్స్ వద్ద వ్యర్థాలన్నీ పేరుకుపోయి మురుగు నీరు దిగువ ప్రాంతానికి పారడం కష్టతరంగా మారింది. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఇటీవలే ఎమ్మెల్యే గణబాబు, జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్‌వర్మలు ఆయా కంపెనీల అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కారిస్తామని హామీ ఇచ్చారు. దీంతో స్థానికులందరూ భారీ వర్షాలు కురవక ముందే గెడ్డ సమస్య పరిష్కారం కోసం వేచిచూస్తున్నారు.



గ్రిల్స్ ఏర్పాటుతో
శ్రీహరిపురం గెడ్డలో నిలిచిపోయిన వ్యర్థాలు

మన్యం వీరుడు అల్లూరికి నివాళి



ఉక్కు టౌన్‌షిప్‌లో అల్లూరి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న డీజీఎం, తదితరులు

ఉక్కుటౌన్‌షిప్, జూలై 4: మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతిని గురువారం స్టీల్‌ప్లాంట్ టౌన్‌షిప్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇక్కడి అల్లూరి విగ్రహానికి ప్లాంట్ డీజీఎం (టీఏ) వీఎస్ భాస్కరరావు, క్షత్రియ సంఘం ప్రతినిధులు పూలమాల వేసి నివాళులర్పించారు. అల్లూరి జీవితం నేటి యువతకు ఆదర్శనీయమన్నారు. కార్యక్రమంలో ప్రతినిధులు కేవీ సుబ్బారావు, వేణువర్మ, దీనంకొండ కృష్ణంరాజు, తదితరులు పాల్గొన్నారు.

కూర్మన్నపాలెం: అల్లూరి సీతారామరాజు ఆశయ సాధనకు నేటి యువతరం ముందుకు రావాలని 87వ వార్డు కార్పొరేటర్ బొండా జగన్ కోరారు. రాజులపాలెంలో అల్లూరి విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి, అడవి బిడ్డల హక్కుల కోసం పోరాడిన యోధుడు అల్లూరి అని పేర్కొన్నారు. స్థానిక నాయకులు వీవీఎస్ఎం రాజా,జయరామరాజు,రాజన్‌రాజు, శ్రీనివాస వర్మ, కృష్ణంరాజు, సుబ్బరాజు, సాయివర్మ, తదితరులు పాల్గొన్నారు.

మల్కాపురం: గ్రేటర్ 59వ వార్డు లక్ష్మీనగర్‌లో అల్లూరి సీతారామరాజు జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి బీజేపీ ఎస్సీ సెల్ నాయకుడు కె.విజయ్‌బాబు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం కోసం ఆంగ్లేయులతో అల్లూరి పోరాడిన విధానాన్ని వివరించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు గురుమూర్తి, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

అగనంపూడి: మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు, పేదల పెన్నిధి వంగవీటి మోహన్‌రంగా జయంతిని స్థానిక సత్రం జంక్షన్‌లో గల మహాత్మాగాంధీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లూరి, వంగవీటి చిత్రపటాలకు సంస్థ అధ్యక్షుడు చిత్తా రామారావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు కరణం పైడిరాజు, ఎం.అప్పారావు, వీరభద్రరావు, అచ్చిబాబు, తదితరులు పాల్గొన్నారు. అలాగే కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్, తెలుగుమహిళ వార్డు అధ్యక్షురాలు గొల్లవిల్లి కనకభవానీలు అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు.

ఎన్.ఎ.డి.జంక్షన్: గోపాలపట్నం తహసీల్దార్ కార్యాలయంలో అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి తహసీల్దార్ విజయ్‌భాస్కర్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఆంగ్లేయుల పాలనకు ఎదురొడ్డి పోరాడిన గొప్ప యోధుడు అల్లూరి అని కొనియాడారు. కార్యక్రమంలో ఆర్ఐ సురేశ్, మోహన్, సుబ్రహ్మణ్యం, వంశీ, తదితరులు పాల్గొన్నారు. 52వ వార్డు శాంతినగర్‌లో డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ క్యాంపు కార్యాలయంలో అల్లూరి జయంతిని నిర్వహించారు.

పెందుర్తి-రూరల్: సుజాతనగర్ 80 అడుగుల రహదారిలో క్షత్రియ సేవా సంఘం సభ్యులు అల్లూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. టీడీపీ వార్డు అధ్యక్షుడు దాట్ల మధు, సంఘ ప్రతినిధులు సుధాకరరాజు, రామరాజు, మురళీరాజు, శ్రీనివాసరాజు, రమేశ్ రాజు,శివవర్మ, తదితరులు పాల్గొన్నారు.

పెదగంట్యాడ: పెదగంట్యాడ: టీడీపీ పెదగంట్యాడ కార్యాలయంలో అల్లూరి చిత్రపటానికి పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పులి వెంకటరమణారెడ్డి పూలమాల వేసి నివాళులరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన అల్లూరి చిరస్మరణీయుడన్నారు. నాయకులు ఎం.పెంటయ్య, ఎం.ముత్యాలు, అక్తర్, ఎన్.శ్రీకాంత్, జి.రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే పెదగంట్యాడ శాఖా గ్రంథాలయంలో అల్లూరి చిత్రపటానికి పూలమాల వేసి లైబ్రేరియన్ పీవీ రమణ, పాఠకులు అంజలి ఘటించారు.

సింధియా: జీవీఎంసీ 62వ వార్డు పరిధి అల్లూరి సీతారామరాజు కాలనీలో గ్రామ కమిటీ ఆధ్వర్యంలో అల్లూరి విగ్రహానికి కార్పొరేటర్ బల్లా లక్ష్మణరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అల్లూరిని అందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. గ్రామ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



రాజులపాలెంలో అల్లూరి విగ్రహానికి పూలమాల వేసి అంజలి ఘటిస్తున్న కార్పొరేటర్ జగన్, తదితరులు



పెదగంట్యాడలో అల్లూరి చిత్రపటానికి పూలమాల వేస్తున్న పులి వెంకటరమణారెడ్డి, తదితరులు



ఉక్కు ఆస్పత్రి ఎదుట ప్లకార్డులు ప్రదర్శిస్తున్న కాంట్రాక్టు కార్మికులు

ఉక్కు ఆస్పత్రి కాంట్రాక్టు కార్మికుల ధర్నా

ఉక్కుటౌన్‌షిప్, జూలై 4: స్టీల్‌ప్లాంట్ జనరల్ ఆస్పత్రిలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు కార్మికులు 86మందికి ఐదు నెలలుగా జీతాలు చెల్లించకపోవడంతో వారు గురువారం ఆస్పత్రి ప్రధాన గేటు వద్ద ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కార్మికుల పట్ల కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, జీతాలు చెల్లించకపోయినప్పటికీ కార్మికులు ఆస్పత్రికి వచ్చే రోగులకు ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశంతో సేవలు అందిస్తున్నారన్నారు. ఉక్కు యాజమాన్యం కూడా ఈ విషయంలో స్పందించాలని కోరారు. ఐదు నెలలుగా జీతాలు లేకపోవడంతో కార్మికులు తమ కుటుంబాలతో ఎలా జీవనం సాగిస్తారో అధికారులు అర్థం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు వీవీ రమణ, గంగరాజు, సోమేశ్, రమణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు ఫ్లెక్సీలు ఏర్పాటు



మల్కాపురం, జూలై 4: నగర పోలీసు కమిషనర్ ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తూ మల్కాపురం ట్రాఫిక్ పోలీసులు పలుచోట్ల ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నారు. అతి వేగం ప్రమాదకరం, నో ర్యాష్ డ్రైవింగ్.. డ్రైవ్ స్మార్ట్ అంటూ పలు స్లోగన్లతో పాటు రోడ్డు ప్రమాదాలకు సంబంధించిన ఫొటోలతో ముద్రించిన ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి, వాహనదారులకు అవగాహన కల్పిస్తున్నారు. వీటిని ప్రధాన కూడళ్లల్లో పోలీసు అధికారులే దగ్గరుండి ఏర్పాటు చేస్తుండడంతో పలువురు అభినందిస్తున్నారు.



వంగవీటి విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతున్న గణబాబు

వంగవీటి మోహనరంగా విగ్రహావిష్కరణ

ఘనంగా జయంతి

మల్కాపురం, జూలై 4: వంగవీటి మోహనరంగా అందరివాడని పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు అన్నారు. పశ్చిమ నియోజకవర్గం కూటమి సమన్వయకర్త విశ్వనాథుల దినకర్ ఆధ్వర్యంలో గాజువాక ఆర్టీసీ డిపో సమీపంలో ఏర్పాటు చేసిన వంగవీటి మోహనరంగా విగ్రహాన్ని గురువారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గణబాబు మాట్లాడుతూ కాపుల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుంద న్నారు. పారిశ్రామిక ప్రాంతంలో తొలిసారిగా వంగవీటి మోహనరంగా విగ్రహం ఏర్పాటు చేశారంటే ఆయనకు ఈ ప్రాంతంలో ఎంతమంది అభిమానులు ఉన్నారో అర్థమవుతుందన్నారు. జైలులో ఉండి శాసన సభ ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందిన వ్యక్తి వంగవీటి అన్నారు. ఈ కార్యక్రమంలో 63వ వార్డు కార్పొరేటర్ గల్లా పోలిపిల్లి (చిన్న), కాపు సంఘాల నాయకులు పొట్టి మూర్తి, జయశంకర్, మజ్జి మాలినాయుడు, ధర్మా, పీలా రామకృష్ణ, డేవిడ్, గేదెల రమణ, మిత్తిరెడ్డి శంకర్, కోట శ్రీనివాసరావు, గోనాపు వెంకటరమణ, జెర్రిపోతుల నరసింగరావు, మజ్జి శ్యామల పాల్గొన్నారు.

గాజువాక: వంగవీటి మోహనరంగా జయంతిని గురువారం పలు ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాజువాకలో వంగవీటి విగ్రహానికి బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేవలం మూడున్నరేళ్లు విజయవాడ ఎమ్మెల్యేగా రంగా ఎనలేని సేవలు అందించారన్నారు. ప్రజల కోసం నిలబడిన వ్యక్తిగా చరిత్రలో రంగా నిలిచారన్నారు. కార్యక్రమంలో నాయకులు గణేశ్, భార్గవ్, పద్మ, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



ఉక్కు సీఎండీ అతుల్‌భట్‌తో కాంట్రాక్టర్ అసోసియేషన్ ప్రతినిధులు

ఉక్కు సీఎండీని కలిసిన కాంట్రాక్టర్లు

ఉక్కుటౌన్‌షిప్, జూలై 4: స్టీల్‌ప్లాంట్ సీఎండీ అతుల్‌భట్‌ను కాంట్రాక్టర్ అసోసియేషన్ ప్రతినిధులు గురువారం కలిశారు. కాంట్రాక్టర్లకు బిల్లులు సరిగ్గా మంజూరు కాకపోవడంతో కాంట్రాక్టు కార్మికులకు వేతనాల చెల్లింపులో ఇబ్బందులు తలెత్తుతున్నాయని, అందువల్ల సకాలంలో బిల్లులు చెల్లించాలని కోరారు. ప్లాంటులో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని విన్నవించారు. దీనిపై సీఎండీ సానుకూలంగా స్పందించారని ప్రతినిధులు తెలిపారు. సీఎండీని కలిసిన వారిలో అసోసియేషన్ ప్రతినిధులు పి.అప్పలనాయుడు, బొడ్డ సన్యాసిరావు, టి.చక్రధర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

14న 'సీ' ఆధ్వర్యంలో ఉక్కు విలీన దీక్ష

ఉక్కుటౌన్‌షిప్, జూలై 4: స్టీల్‌ప్లాంటును సెయిల్‌లో పునఃవిలీనం చేయాలని, ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని పేర్కొంటూ ఈ నెల 14న ఉక్కు విలీన దీక్ష చేపట్టాలని ఉక్కు అధికారుల సంఘం (సీ) ప్రతినిధులు తీర్మానం చేశారు. స్టీల్‌ప్లాంటును సెయిల్‌లో విలీనం చేయాలని, పూర్తి స్థాయిలో ఉత్పత్తి చేయాలని, తదితర అంశాలపై ఉక్కు విలీన దీక్ష చేపడుతున్నట్టు పేర్కొన్నారు. 'సీ' భవన్ వద్ద ఆ రోజు ఉదయం ఎనిమిది నుంచి రాత్రి ఎనిమిది గంటల వరకు విలీన దీక్ష కొనసాగుతుందన్నారు.

ముందస్తు వైద్య పరీక్షలతో కేన్సర్ నుంచి రక్షణ

పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు

ఆర్పీపేట, (కంచరపాలెం), జూలై 4: ముందస్తు వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా కేన్సర్ మహమ్మారి నుంచి పూర్తి స్థాయిలో రక్షణ పొందవచ్చని పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు అన్నారు. 57వ వార్డు పరిధి ఆశవానిపాలెంలో గురువారం ప్రముఖ స్వచ్ఛంద సంస్థ టాస్,మహాత్మాగాంధీ కేన్సర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత స్క్రీనింగ్ టెస్టు శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. టాస్ వ్యవస్థాపకుడు హరినారాయణ ఆధ్వర్యంలో చేపడుతున్న సామాజిక కార్యక్రమాలను అభినందించారు. కేన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు మహిళలంతా చేయించుకోవాలని కోరారు. అనంతరం సుమారు 70 మందికి స్క్రీనింగ్ టెస్టు చేశారు. కార్యక్రమంలో వైద్యులు సుభద్ర, సౌజన్య టాస్ ప్రతినిధులు ముత్యాలనాయుడు, స్వాతి, నరేశ్, రేణుక, తదితరులు పాల్గొన్నారు.

విలువలతో కూడిన రాజకీయాలకు రోశయ్య స్ఫూర్తి

జయంతి వేడుకల్లో వక్తలు



పల్లా శ్రీనివాసరావును సత్కరిస్తున్న నిర్వాహకుడు పైడా కృష్ణ ప్రసాద్, తదితరులు

విశాఖపట్నం, జూలై 4: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, తమిళనాడు గవర్నర్‌గా పని చేసిన కొణిజేటి రోశయ్య రాజకీయ భీష్మాచార్యులుగా ఎదిగారని వక్తలు కొనియాడారు. విలువలతో కూడి రాజకీయాలు చేయడంలో ఆయన్ను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. సిరిపురం వీఎంఆర్డీఏ చిల్డ్రన్స్ థియేటర్‌లో గురువారం రాత్రి రోశయ్య 91వ జయంతి ఘనంగా నిర్వహించారు. ముందుగా పైడా విద్యా సంస్థల అధినేత పైడా కృష్ణప్రసాద్ అధ్యక్షతన మాజీ రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేష్, ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు కొణతాల రామకృష్ణ, పీవీజీఆర్ గణబాబు, పంచకర్ల రమేష్‌బాబు, తదితరులు రోశయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ రాజకీయాలను కేవలం రాజకీయాలుగా చూసిన వ్యక్తి రోశయ్య అన్నారు. ఆయన దగ్గర నుంచి ఎన్నో విషయాలు నేర్చుకున్నానన్నారు యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ మాట్లాడుతూ ఆయన సుదీర్ఘ రాజకీయాలను కీర్తిస్తూ పుస్తకం రాయాలనుకున్నప్పటికీ సగంలోనే వదిలేశానన్నారు. కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ రోశయ్యతో కలిసి పనిచేయడం ఎప్పుడూ మరిచిపోలేనన్నారు. పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ రాజకీయాల్లో రోశయ్య వంటి వారు అరుదుగా ఉంటారన్నారు. కార్యక్రమంలో కంకటాల మల్లిక్, వైభవ్ జ్యూవెలర్స్ మల్లిక, మట్టపల్లి హనుమంతరావు, సీఎంఆర్ అధినేత మావూరి వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి: సీఐ విద్యాసాగర్

సింధియా, జూలై 4: మత్తు, మాదక ద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని మల్కాపురం సీఐ విద్యాసాగర్ సూచించారు. జనసేన పార్టీ 63వ వార్డు అధ్యక్షుడు జి.శివకుమార్ ఆధ్వర్యంలో గురువారం పలు పాఠశాలల్లో మాదక ద్రవ్యాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి తరాలకు ఆదర్శమని, అందువల్ల విద్యార్థులందరూ చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. ఎవరైనా మాదక ద్రవ్యాలు వాడినా, విక్రయించినా తక్షణమే '100'కు డయల్ చేసి సమాచారం అందించాలని కోరారు. కార్యక్రమంలో జనసైనికులు నానాజీ, లత, ధన, రాజీ, తదితరులు పాల్గొన్నారు.

కాలుష్య నివారణకు మొక్కలు నాటాలి

కూర్మన్నపాలెం, జూలై 4: ఆటోనగర్‌లో ఐలా ఆధ్వర్యంలో గురువారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఐలా చైర్మన్ కె.సత్యనారాయణరెడ్డి మొక్కలు నాటాక మాట్లాడారు. కాలుష్య నివారణకు విధిగా మొక్కలు నాటాలని పారిశ్రామికవేత్తలకు పిలుపునిచ్చారు. ఆటోనగర్‌లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మొక్కలు నాటడంతో పాటు బాధ్యతగా పెంచాలని కోరారు. ఐలా వైస్ చైర్మన్ కొల్లి ఈశ్వరరావు, సెక్రటరీ చీకటి సత్యనారాయణ, కోశాధికారి పద్మావతి, మాజీ చైర్మన్ యార్లగడ్డ సాంబశివరావు, శేషగిరిరావు, ఎంఎస్ఎంఈ ఏడీ చంద్రమౌళి, వాసీవా ప్రతినిధులు శ్రీనివాసరాజు, ప్రభాకర్, కృష్ణప్రసాద్, రమేశ్ పాల్గొన్నారు.

శంకర్ ఫౌండేషన్‌లో అత్యాధునిక రెటినా పరికరాలు

వేపగుంట, జూలై 4: నాయుడుతోట సాయిమాధవనగర్‌లో ఉన్న శంకర్ ఫౌండేషన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన రెటినా అత్యాధునిక పరికరాలను ఎల్ఐసీ సౌత్ సెంట్రల్ జోనల్ మేనేజర్ ఎల్‌కే శ్యామ్ సుందర్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్ఐసీ సీఎస్ఆర్ నిధులు రూ. 46 లక్షలతో అత్యాధునిక పరికరాలను కొనుగోలు చేసినట్టు చెప్పారు. ఈ పరికరాల సాయంతో రెటినా సమస్యను త్వరగా గుర్తించడంతో పాటు చికిత్స చేయవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసీ సౌత్ జోనల్ మేనేజర్ పునీత్‌కుమార్, శంకర్ ఫౌండేషన్ ట్రస్టీ ఆత్మకూరు కృష్ణకుమార్, జీఎం రాధాకృష్ణ, ఎల్ఐసీ అధికారులు ఊతుప్ జోసెఫ్, ఆర్ఎం శారద, ప్రతాప్ దాస్, సీనియర్ డీఎంపీ రాజశేఖర్, మార్కెటింగ్ మేనేజర్ రవికిరణ్, వెంకటకుమార్, శంకర్ ఫౌండేషన్ అధికారులు పాల్గొన్నారు.

సీపీ ఆదేశాలతో క్లీన్ అండ్ గ్రీన్

పెందుర్తి, జూలై 4: పెందుర్తిలోని రాజుచెరువు, జేఎన్ఎన్‌యూఆర్ఎం కాలనీలో జీవీఎంసీ సిబ్బంది ఎట్ట కేలకు పారిశుధ్య పనులు చేపట్టారు. సీపీ ఇక్కడి కాలనీవాసులతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు పలు సమస్యలను ప్రస్తావించగా సీపీ ఆదేశాలతో కాలనీలో జోనల్ సిబ్బంది వీధి లైట్లు వెలిగించేందుకు చర్యలు చేపట్టారు,

పారిశుధ్య కార్మికుల సేవలు ప్రశంసనీయం

అగనంపూడి, జూలై 4: పరసరాల పరిశుభ్రతకు పారిశుధ్య కార్మికులు చేస్తున్న సేవలు ప్రశంసనీయమని 79వ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ అన్నారు. వార్డు పరిధిలోని పారిశుధ్య కార్మికులకు గురువారం ఆయన రెయిన్ కోట్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులంతా అంకిత భావంతో పనిచేసి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. కార్మికులకు ఎలాంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి చొరవ తీసుకుంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ కోటేశ్వరరావు, నాయకులు బి.సత్యనారాయణ, ఎం.వెంకటరావు, ఎస్.సింహాచలం, పి.నాగేశ్వరావు, హరిత, తదితరులు పాల్గొన్నారు.

'చేపల బజారుకు విద్యుత్ సౌకర్యం కల్పిస్తాం'

పూర్ణామార్కెట్, జూలై 4: గ్రేటర్ 35 వార్డు పరిధిలోని చేపల బజారుకు విద్యుత్ సౌకర్యం కల్పిస్తామని టీడీపీ దక్షిణ ఇన్‌చార్జి సీతంరాజు సుధాకర్ హామీ ఇచ్చారు. చేపల బజారును ఆయన పార్టీ వార్డు నాయకులతో కలసి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా మహిళా వ్యాపారులు మాట్లాడుతూ వైసీపీ ఐదేళ్ల పాలనలో ఎటువంటి అభివృద్ధి జరగలేదన్నారు. విద్యుత్ సౌకర్యం కూడా కల్పించలేదని వాపోయారు. చీకట్లో వ్యాపారాలు సాగడం లేదన్నారు. దీంతో ఆయన అధికారులతో మాట్లాడి విద్యుత్ సౌకర్యం కల్పిస్తామన్నారు. కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు పాల్గొన్నారు.

కనకమహాలక్ష్మికి క్షీరాభిషేకం

పూర్ణామార్కెట్, జూలై 4: వన్‌టౌన్ బురుజుపేటలోని కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయం లో గురువారం ఉదయం క్షీరాభిషేకం నిర్వహించారు. అనంతరం అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. అధికారులు ఏర్పాట్లు చేశారు.

TO-LET
READY FOR OCCUPATION
Ground Floor, 1800 Sft. with Strong Room and 300 Sft. with Showroom Building available for Rent at Womens College Road, SRIKAKULAM.
Contact: 9494589889








అల్లూరి విగ్రహానికి పూలమాల వేస్తున్న టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మహ్మద్ నజీర్


అల్లూరి సీతారామరాజు చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న వాకర్స్ సభ్యులు

అల్లూరి స్ఫూర్తితో ముందుకు సాగాలి

» టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మహ్మద్ నజీర్

సీతమ్మధార, జూలై 4: స్వాతంత్ర్యం కోసం తన ప్రాణాలను అర్పించిన మహనీయుడు అల్లూరి సీతారామరాజును యువత స్ఫూర్తిగా తీసుకోవాలని, పోరాట స్ఫూర్తితో ముందుకు నడవాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మహ్మద్ నజీర్ పేర్కొన్నారు. అల్లూరి సీతారామరాజు 127వ జయంతిని పురస్కరించుకొని సీతమ్మధారలో గల అల్లూరి సీతమ్మరామారాజు కూడలిలో గల అల్లూరి విగ్రహానికి నజీర్, బీజేపీ నేత సునిల్ అగర్వాల్ తదితరులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు నమ్మి రవికుమార్, గొంప ధర్మారావు, పీవీ వసంతరావు, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

పూర్ణామార్కెట్: స్వాతంత్య పోరాటంలో బ్రిటిష్ వారిని ఎదురించి నిలిచిన పోరాట యోధుడు అల్లూరి సీతారామరాజును ఆదర్శంగా తీసుకోవాలని 35వవార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు పేర్కొన్నారు. అల్లూరి జయంతిని పురస్కరించుకొని గురువారం దుర్గాలమ్మ గుడిప్రాంతంలో ఉన్న అల్లూరి సీతారామరాజు విగ్రహానికి


నివాళి అర్పిస్తున్న గుంటూరు వెంకట నరసింహారావు

టీడీపీ దక్షిణ ఇన్‌చార్జి సీతంరాజు సుధాకర్‌తో కలసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అల్లూరి పోరాట పటిమను వివరంచారు. పార్టీ నాయకులు బొచ్చారామిరెడ్డి, కూటమి నేతలు పాల్గొన్నారు.

మురళీనగర్: మురళీనగర్ వాకర్స్‌క్లబ్‌లో గురువారం అల్లూరి. 127వ జయంతి వేడుకలు జరిగాయి. క్లబ్ అధ్యక్షుడు పల్లా చంద్రమౌళి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో క్లబ్ పూర్వ అధ్యక్షులు ఎన్.బుచ్చయ్య చౌదరి, ఉపాధ్యక్షులు ఏవీసుబ్బారావు, కార్యదర్శి పి.చెల్లారాజు, కమిటీ సభ్యులు అతిథులు పాల్గొన్నారు. వాకర్స్‌క్లబ్‌లోని కళావేదిక వద్ద అల్లూరి చిత్ర పటానికి పూలమాలలతో నివాళులర్పించిన సభ్యులు అల్లూరి సీతారామరాజు పోరాటాన్ని శ్లాఘించారు. భోగాపురం ఎయిర్‌పోర్టుకు అల్లూరి పేరుపెట్టే ప్రతిపాదన ఆహ్వానించదగ్గ పరిణామమన్నారు.

సీతమ్మధార: పార్లమెంట్ ఆవరణలో అల్లూరి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని విశాఖ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ గుంటూరు వెంకట నరసింహారావు విజ్ఞప్తి చేశారు. సీతమ్మధార కూడలిలో గల అల్లూరి విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కొండబాబు, సతీష్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు. అర్బన్ తహసీల్దార్ శ్రీరామమూర్తి సీతమ్మధార కూడలిలో గల అల్లూరి విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

పల్లాను కలిసిన గండి బాబ్జీ

సీతమ్మధార, జూలై 4: తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావును పార్టీ జిల్లా అధ్యక్షుడు గండి బాబ్జీ, ఉత్తర నియోజకవర్గం పార్టీ ఇన్‌చార్జి వెల్లంకి భరత్ గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పల్లాకు పుష్పగుచ్ఛం ఇచ్చి, శాలువా కప్పి సత్కరించారు. అనంతరం స్థానిక రాజకీయ, సామాజిక పరిస్థితులపై చర్చించారు.


టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్‌కి పుష్పగుచ్ఛం అందజేస్తున్న గండి బాబ్జీ

అన్న క్యాంటీన్ పనుల పరిశీలన

జగదాంబకూడలి, జూలై 4: పాత బస్‌స్టాండ్ వద్ద అన్న క్యాంటీన్ ఏర్పాటు కోసం జరుగుతున్న పనులను దక్షిణ టీడీపీ ఇన్‌చార్జి సీతంరాజు సుధాకర్ గురువారం పరిశీలించారు. ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం, పాత బస్టాండ్ వద్ద అన్నక్యాంటీన్


వెలంపేటలో అన్నక్యాంటీన్ పనులు పరిశీలిస్తున్న సీతంరాజు సుధాకర్, తదితరులు

ఏర్పాటు కోసం జీవీఎంసీ అధికారులు చేపట్టిన ఆధునికీకరణ పనులు, అన్నక్యాంటీన్ డిజైన్ దెబ్బతినకుండా ఉండేలా పనులు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. ఇక్కడ సచివాలయం స్థానంలో అన్నక్యాంటీన్ ఏర్పాటుకు అధికారులు చర్యలు తీసుకున్నారు. పేదల ఆకలి తీర్చాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఏర్పాటు చేసిన అన్నక్యాంటీన్లు తిరిగి నియోజకవర్గంలో అందుబాటులోకి రానున్నాయన్నారు. కేజీహెచ్ టర్నర్ చౌల్ట్రీ వద్ద ఏర్పాటైన అన్నక్యాంటీన్లు ఆధునికీకరణ పనులు ముగిసిన వెంటనే ప్రారంభమవుతాయన్నారు. పేద, బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి, పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్టీఆర్ పేరుమీద అన్నక్యాంటీన్లు తిరిగి ఏర్పాటు చేయడం గొప్పవిషయం అన్నారు. గతంలో అన్నక్యాంటీన్ డిజైన్ మాదిరిగానే రూపకల్పన చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బొచ్చారాము, కార్పొరేటర్ విల్లూరి భాస్కర్, డొకర రమణ, జనసేన ప్రతినిధులు పాల్గొన్నారు.

'అగ్రి గోల్డ్ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి'

జ్ఞానాపురం, జూలై 4: అగ్రిగోల్డ్ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు ముప్పాళ్ల నాగేశ్వరరావు కోరారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం సీపీఐ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు ఈవీ నాయుడు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడారు. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు, ఎంపీలకు అగ్రిగోల్డ్ సమస్యలపై వినతిపత్రాలు అందజేయాలని సూచించారు. కార్యక్రమంలో లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జీ, అచ్యుతరావు,పైడిరాజు, నరసింహులు, జయసింహ, గోవింద తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న నాగేశ్వరరావు

రక్తదానానికి యువత ముందుకురావాలి

సీతమ్మధార, జూలై 4: రక్తదానం చేయడానికి ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా ముందుకు రావాలని బీజేపీ నాయకులు శ్యామలదీపిక, సునిల్ అగర్వాల్ కోరారు. సీతమ్మధార ఎస్‌ఎఫ్‌ఎస్ పాఠశాల వెనుక రోడ్డులో ట్రెండ్జ్ 47 ఆధ్వర్యంలో గురువారం రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. యువత, పోలీసులు, రక్తదానం చేశారు. నిర్వాహకుడు చరణ్‌ను అభినందించారు. తన సెలూన్ ద్వారా పేద పిల్లలను, వృద్ధులు, వికలాంగులకు, మానసిక రోగులకు ఉచితంగా హెయిర్ కటింగ్ చేస్తూ స్ఫూర్తిగా నిలిచారన్నారు.


శిబిరంలో పాల్గొన్న బీజేపీ నేతలు శ్యామల, అగర్వాల్

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

అక్కయ్యపాలెం, జూలై 4: గ్రేటర్ 42వ వార్డు రైల్వేన్యూకాలనీ షిర్డీ సాయిధ్యాన మందిరంలో గురువారం ఆర్కే హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. వంద మంది భక్తులకు బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు నూకల శేషగిరిరావు, ఆస్పత్రి సిబ్బంది గౌరినాయుడు, చంటి, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతకు ప్రజలు సహకరించాలి


అవగాహన కల్పిస్తున్న కార్పొరేటర్ వీరారావు

అక్కయ్యపాలెం, జూలై 4: పరిసరాల పరిశుభ్రతకు ప్రజలంతా సహకరించాలని 27వ వార్డు కార్పొరేటర్ గొలగాని వీరారావు సూచించారు. జీవీఎంసీ ప్రాథమిక పాఠశాలలో గురువారం శానిటరీ ఇన్‌స్పెక్టర్ కృష్ణ ఆధ్వర్యంలో స్వచ్ఛ సర్వేక్షణ్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవీఎంసీ సిబ్బంది డస్ట్‌బిన్లను సరఫరా చేశారని, వాటిలో వేర్వేరుగా తడి, పొడి, హానికర వ్యర్థాలను వేసి పారిశుధ్య కార్మికులకు అందజేయాలన్నారు. దీంతో డంపింగ్ యార్డుల్లో గ్రేడింగ్ చేయడం సులభమవుతుందన్నారు. సింగిల్ యూజ్ పాలిథిన్ కవర్లను వాడితే అనారోగ్య సమస్యలు తలెత్తుతాయన్నారు. కార్యక్రమంలో జోన్-3 ఏఎంహెచ్‌వో ప్రసాదరావు, అల్లూరి సత్యనారాయణరెడ్డి, లక్ష్మీ శివప్రసాద్, మాధురి, సత్యవతి, లక్ష్మణ్, సత్యనారాయణ, ఆశిష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

డాబాగార్డెన్స్: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని బీజేపీ దక్షిణ కన్వీనర్ అత్తిలి శంకరరావు పిలుపునిచ్చారు. లలితాకాలనీ పార్కులో గురువారం 'అమ్మపేరుతో ఒక మొక్క (ఏక్ పేడ్ మా కే నామ్) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మొక్కలను నాటారు. అనంతరం మాట్లాడుతూ యువత పెద్ద ఎత్తున మొక్కలు నాటడం ద్వారా కాలుష్యాన్ని నివారించవచ్చునన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు వానపల్లి గాయత్రి ఫణికుమారి, సారిపల్లి మహేశ్, బీజేపీ నాయకులు విల్లూరి మోహనరావు, అల్‌భట్, జనసేన నేతలు రూప, శ్రీనివాస్, గోపి, విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


మొక్కలు నాటుతున్న శంకరరావు, తదితరులు


స్వచ్ఛసర్వేక్షణ్‌పై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

పరిశుభ్రతపై అవగాహన అవసరం

డాబాగార్డెన్స్: విద్యార్థి దశ నుంచే పరిశుభ్రతపై అవగాహన పెంచుకోవాలని 31వ వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఎం.కామేశ్వరరెడ్డి, ఆర్‌బీఎంయుపీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు హనుమంతు ప్రభాకరరావు అన్నారు. ఆర్‌బీఎంయుపీ పాఠశాలలో గురువారం స్వచ్ఛసర్వేక్షణ్‌పై అవగాహన కల్పించారు. తడి, పొడి చెత్త, డెంగ్యూ తదితర అంశాలపై వివరించారు. చేతులు తరచూ శుభ్రం చేసుకోవాలని, నీరు నిల్వ ఉండకూడదని తెలిపారు. అనంతరం పరిసరాలను పరిశుభ్రం చేశారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

CLASSIFIEDS



EDUCATION
DISTANCE EDUCATION
★ Degree, B.Tech., MBA, Diploma, B.Ed., Pharmacy మరియు ఇతర కోర్సులలో అడ్మిషన్స్. పాస్ గ్యారంటీ కలదు. రెగ్యులర్ మరియు డిస్టెన్స్ మోడ్. సంప్ర॥ 7997296796
AJV_192555

PLOT FOR SALE
★ SK Builders & Developers Beach Aero City. VMRDA Approved Plots. L.P. No.37/2023. భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌కి అతి చేరువలో మరియు బీచ్‌కి ఆనుకొని 150 అ॥ రోడ్ ఫేసింగ్ * ఫ్యామిలీతో ఫారన్ ట్రిప్ * ఈ ఆఫర్ కొద్ది రోజులు మాత్రమే. బ్యాంక్ లోన్ సదుపాయం. సంప్ర॥ 9885535454
AJV_192970

For Advertisement Contact :
9963231176
9966165093

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చేర్పించాలి

» రాంజీ ఎస్టేట్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల ఇంటింటి ప్రచారం



ర్యాలీ నిర్వహిస్తున్న పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు

కంచరపాలెం, జూలై 4: ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని జీవీఎంసీ రాంజీ ఎస్టేట్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్.దొరబాబు పేర్కొన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి గురువారం విద్యా ప్రవేశం ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని అర్హతలున్న ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని, ప్రభుత్వం ఉచితంగా పుస్తకాలు, యూనిఫాం తదితర వస్తువులు అందిస్తోందన్నారు. ఎలాంటి ఫీజులు చెల్లించనవసరం లేదని, పైగా మధ్యాహ్న భోజనం కూడా పెడతామన్నారు. పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పిస్తే వారిని ఉత్తంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. ఇందులో భాగంగా యాంటీ డ్రగ్స్‌పై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సూర్య ప్రభ, త్రినాథ్, కృషవేణి, రజని, ఎస్ఎంసీ చైర్మన్ నళిని పాల్గొన్నారు.

7న జిల్లా స్థాయి చదరంగం పోటీలు

విశాఖపట్నం (స్పోర్ట్సు), జూలై 4: ఆల్ వైజాగ్ చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 7న జిల్లా స్థాయి అండర్-11 బాల, బాలికల చెస్ పోటీలు, జిల్లా జట్టు ఎంపికలు జరుగుతాయని సంఘం కార్యదర్శి మణికంఠరావు తెలిపారు. బుల్లయ్య కాలేజీలో జరిగే టోర్నీలో పాల్గొనేందుకు జనవరి ఒకటి, 2013న లేదా ఆ తర్వాత పుట్టినవారై ఉండాలని స్పష్టం చేశారు. తొలి రెండు స్థానాల్లో నిలిచినవారు ఈనెల 27 నుంచి పశ్చిమ గోదావరిలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. ఆసక్తి గలవారు 9848460137, 8977161226 నంబర్లలో సంప్రదించాలన్నారు.

'కార్మిక హక్కుల రక్షణకు పోరాటం'

డాబాగార్డెన్స్, జూలై 4: కార్మిక హక్కుల పరిరక్షణకు అల్లూరి స్ఫూర్తితో పోరాటాలు చేస్తామని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్కేఎస్వీ కుమార్ పేర్కొన్నారు. అల్లూరి జయంతి సందర్భంగా డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా సీఐటీయూ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. బి.లక్ష్మీనారాయణ, ఈస్ట్ ఏసీపీ జయరాంప్రసాద్, లైన్స్ బ్లడ్ బ్యాంక్ చైర్మన్ దుర్గాప్రసాద్ తదితరులు హాజరయ్యారు. అనంరం రక్తదానం చేసిన వారిని అతిథులు అభినందించారు.

హాకర్స్ జోన్‌లో దుకాణాలు కేటాయించండి

» మంత్రి లోకేశ్‌కు తోపుడు బండ్ల సంక్షేమ సంఘం వినతి


మంత్రి లోకేశ్‌కు వినతిపత్రం ఇస్తున్న సభ్యులు

మహారాణిపేట, జూలై 4: ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద నిర్మించిన హాకర్స్ జోన్‌ను ఉడా అధికారులు కమర్షియల్ కాంప్లెక్స్‌గా మార్చి చిరు వ్యాపారులకు అన్యాయం చేశారని, న్యాయం చేయాలని నగరంలోని ఆహార తోపుడు బండ్ల సంక్షేమ సంఘం అధ్యక్షుడు దాకమర్రి బాలాజీ మంత్రి నారా లోకేశ్‌ను కోరారు. మంగళగిరిలో గురువారం మంత్రిని కలిసి వినతిపత్రాన్ని అందించారు. గతంలో ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద చిరు వ్యాపారాలు సాగించేవారమని, టీడీపీ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఇక్కడ హాకర్స్ జోన్ పేరుతో దుకాణాలు నిర్మించారన్నారు. ఇక్కడ వ్యాపారం చేసుకునే వారికే తక్కువ అద్దెకు కేటాయిస్తామని జీవీఎంసీ అధికారులు చెప్పినా, ఒక్కో దుకాణానికి రూ.18,500 అద్దెగా నిర్ణయించారన్నారు. చిరువ్యాపారాలతో కుటుంబాలను సాకుతున్న తాము అంత మొత్తం చెల్లించలేమని, తక్కువ అద్దెకు దుకాణాలు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని వినతిప్రతం సమర్పించారు.

సీఎస్‌ఈనే...

... 5వ పేజీ తరువాయి

రూ.10 లక్షల నుంచి రూ.11 లక్షలు అవుతుందని గాజువాకకు చెందిన దాసరి సురేంద్ర అనే పేరెంట్ వెల్లడించారు. పొరుగు జిల్లాలో ప్రముఖ కళాశాలలో మెకానికల్ ఇంజనీరింగ్‌లో సీటుకు రెండు లక్షలు డొనేషన్ చెల్లించామని తగరపువలసకు చెందిన వెంకట్ అనే పేరెంట్ వివరించారు. ప్రభుత్వం నిర్దేశించిన ఫీజులు మాత్రమే తీసుకుని సీట్లు కేటాయించాలన్న నిబంధనను ఏ ఒక్క కళాశాల యాజమాన్యం పాటించడం లేదని పలువురు తల్లిదండ్రులు చెబుతున్నారు. ఇంజనీరింగ్‌లో కంప్యూటర్ సైన్స్ కాకుండా మిగిలిన బ్రాంచీలకు పెద్దగా డిమాండ్ ఉండడం లేదు. ఏయూలో మాత్రం కంప్యూటర్ సైన్స్ తరువాత మిగిలిన బ్రాంచీల్లో చేరేందుకు విద్యార్థులు వెబ్ఆప్షన్లు ఇస్తున్నారు. కంప్యూటర్ సైన్స్ కాకుండా ఇతర బ్రాంచీల విద్యార్థులు క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో ఐటీ రంగంలో ఉద్యోగం పొందాలంటే కంప్యూటర్ సంబంధిత కోర్సులు చేయాల్సిందేనని ఐటీ కన్సల్టెంట్ నిపుణుడు నరసింహారావు వ్యాఖ్యానించారు. ఐటీ రంగంలోనే భారీ ఉద్యోగాలు ఉన్నందున ఎక్కువ మంది కంప్యూటర్ సైన్స్ కోర్సుల్లో చేరుతున్నారని, ఈ ట్రెండ్ రెండున్నర దశాబ్దాల నుంచి కొనసాగుతుందన్నారు. గడచిన రెండు, మూడేళ్ల నుంచి కంప్యూటర్ సైన్స్‌తో పాటు అందులో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషీన్ లెర్నింగ్, డేటాసైన్స్ కోర్సులు వచ్చాయన్నారు.

ఎక్కువ ఉద్యోగాలతోనే కంప్యూటర్ సైన్స్‌పై ఆసక్తి

ఆచార్య వెంకటరావు, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి, ఏయూ ఇంజనీరింగ్ కళాశాల

ఎప్పటి మాదిరిగానే ఈ ఏడాది కూడా కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్‌లో ప్రవేశాలకు విద్యార్థులు, తల్లిదండ్రులు మొగ్గుచూపుతున్నారు. పేరున్న కళాశాలల్లో సీటు కోసం లక్షలు వెచ్చిస్తున్నారు. ప్రస్తుతం ఐటీలో కొంత స్లంప్ ఉన్నా...ఇప్పటికీ ఈ రంగంలోనే ఎక్కువ ఉద్యోగాలు దొరుతుతున్నాయి. తొలుత తక్కువ ప్యాకేజీతో చేరినా తరువాత అనుభవం, కొత్త కోర్సులు నేర్చుకుంటే మంచి భవిష్యత్తు ఉంటోంది. ఇంజనీరింగ్‌లో చేరే విద్యార్థులు కొత్త అంశాలను నేర్చుకునే దిశగా ప్రయత్నించి పోటీతత్వం అలవర్చుకుంటే బ్రాంచి ఏదైనా ఫర్వాలేదు.

సమస్యల బందిఖానా

... 5వ పేజీ తరువాయి

తగ్గుతూ వస్తోంది. యుద్ధప్రాతిపదికన కానిస్టేబుళ్ల నియామకం జరగాల్సి ఉంది.

జిల్లా జైలు కోసం ప్రతిపాదనలు

ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో జిల్లా జైలు కట్టాలని జైళ్ల శాఖ నిర్ణయించినా, ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో జిల్లా జైలు నిర్మిస్తే కేంద్ర కారాగారంలో రద్దీ తగ్గుతుందని అధికారుల భావన. ఆ మేరకు అక్కడ జైలు నిర్మించాలని, అందుకోసం కొంత స్థలం కేటాయించాలని కోరినా ప్రభుత్వం స్పందించలేదు. కనీసం కేంద్ర కారాగారం అయినా విస్తరించి, కొత్తగా బ్లాకులు నిర్మించాల్సి ఉన్నా, ఆ దిశగా ఎలాంటి చర్యలూ తీసుకోలేదు.

హోం మంత్రికి నివేదించాం

కిషోర్‌కుమార్, పర్యవేక్షణాధికారి, కేంద్ర కారాగారం, విశాఖపట్నం

రెండు రోజుల క్రితం కేంద్ర కారాగారాన్ని సందర్శించిన హోం మంత్రికి ఇక్కడి పరిస్థితులను వివరించాం. క్షమాభిక్ష అంశంతో పాటు, కారాగారంలో ఖైదీల సంఖ్య పెరిగిన విషయం, సిబ్బంది కొరత వంటివి ఆమె దృష్టికి తీసుకువెళ్లాం. కారాగారాల సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కొద్దిరోజుల్లోనే సమస్యలు తొలగిపోవచ్చు.

మత్స్యకార బోట్లకు ట్రాన్స్‌పాండర్లు

... 5వ పేజీ తరువాయి

వినిపిస్తున్నాయి. మత్స్యకారుల సంక్షేమం, భద్రత కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొత్త తరహా ప్రయత్నాలు చేస్తుంటే వాటికి వారు సహకరించడం లేదనే వాదన కూడా వినిపిస్తోంది.

వారు తొలగించేశారు

హార్బర్‌లో ఐదు బోట్లకు ట్రాన్స్‌పాండర్లను అమర్చాం. కానీ వాటిని వారు ఉపయోగించడం లేదు. రెండు, మూడు సార్లు చెప్పి చూశాం. అయినా ప్రయోజనం లేదు. వేరే బోట్లకు అమర్చే యోచన చేస్తున్నాం. **- విజయకృష్ణ, జేడీ, మత్స్య శాఖ**

ఖాకీ వసూల్

... 5వ పేజీ తరువాయి

పోలీసులు సెక్షన్ 338 కింద కేసు నమోదుచేశారు. సదరు సంస్థ కూడా గాయపడిన వారిని ఒక కార్పొరేట్ ఆస్పత్రిలో చేర్పించి వైద్యం చేయించింది. దీనికోసం రూ.20 లక్షల వరకూ ఖర్చయినట్టు సమాచారం. కానీ ఆ సంస్థ ప్రతినిధిని సదరు అధికారి తన కార్యాలయానికి పిలిపించుకుని రూ.20 లక్షలు డిమాండ్ చేసినట్టు సమాచారం. సాధారణంగా గాయాలైన కేసులో రూ.50 వేలు కాదంటే రూ.లక్ష వరకూ పోలీసులు అడగడం సహజమని...అంతభారీ మొత్తం అడగమేమిటని, సదరు అధికారి నియమించుకున్న ఇద్దరు కానిస్టేబుళ్ల వద్ద సంస్థ ప్రతినిధులు వాపోయినట్టు పోలీస్ సిబ్బందే పేర్కొంటున్నారు. తర్వాత ఎంతకి సెటిల్ చేసుకున్నారనేది తమకు తెలియనివ్వలేదని సంబంధిత స్టేషన్ సిబ్బంది చెబుతున్నారు. అదేవిధంగా నగరంలో రేషన్ బియ్యం తరలించే ఎండీయూ వాహనాల యూనియన్ నేతను బెదిరించి నెలవారీ మామూళ్లు తీసుకుంటున్నట్టు సదరు అధికారిపై ఆరోపణలు ఉన్నాయి. తన పరిధిలోని ఒక పోలీస్ స్టేషన్‌కు చీటింగ్ అభియోగంపై ఫిర్యాదు వస్తే..ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తిని పిలిచి తన కార్యాలయంలో నిర్బంధించారు. తనదైన శైలిలో బూతులతో బెదిరించారు. తాను తప్పుచేయలేదని అతను మొత్తుకున్నాసరే...భారీగా లాభాలు పొందావని చెప్పి రూ.లక్షలు వసూలు చేసినట్టు ఆరోపణలు ఉన్నాయి. ఆయన వ్యవహారశైలిపై గతంలో సీపీలుగా పనిచేసిన వారికి కొంతమంది ఫిర్యాదులు చేసినప్పటికీ ఎందుచేతనో చర్యలు మాత్రం తీసుకోలేకపోయారు. కొత్త సీపీ బాధ్యతలు చేపట్టడంతో సదరు అధికారి ఆగడాలకు అడ్డుకట్ట పడుతుందని సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులు, సిబ్బంది ఆశాభావం వ్యక్తంచేస్తున్నారు.

జల వనరుల బకాయిలు రూ.389.12 కోట్లు

... 5వ పేజీ తరువాయి

రూ.121.12 కోట్ల బిల్లులు సీఎఫ్‌ఎంఎస్‌కు అప్‌లోడ్ చేశామన్నారు. మరో రూ.29.09 కోట్ల బిల్లులు సిద్ధం చేశామన్నారు. ఇంకా రూ.238.89 కోట్ల విలువైన పనులు పూర్తికాగా వాటి వివరాలు ఎంబుక్‌లో నమోదుచేయాల్సి ఉందన్నారు. ఉత్తరాంధ్రలో భారీ, మధ్య తరహా ప్రాజెక్టులు 18 ఉన్నాయని, వీటిలో వంశధార ప్రాజెక్టు నిర్వహణ, అత్యవసర పనులు చేపట్టిందుకు రూ.25 కోట్లు, తారకరామా ప్రాజెక్టుకు రూ.20 కోట్లు, మూడు జిల్లాల్లో జపాన్ నిధులతో చేపట్టిన పనులకు సంబంధించి రూ.35 కోట్లు బిల్లులు విడుదల చేయాల్సి ఉందన్నారు. ఇంకా మహేంద్రతనయా ఆఫ్‌షోర్ ప్రాజెక్టు కోసం రూ.35 కోట్లతో పనులు పూర్తిచేయగా, వాటిలో రూ.20.34 కోట్ల బిల్లులు అప్‌లోడ్ చేశామన్నారు. నదుల వరద కట్టల మరమ్మతుల కోసం రూ.51 కోట్లు వెచ్చించగా రూ.17 కోట్లు, తాటిపూడి ప్రాజెక్టు కింద రూ.17.6 కోట్ల పనులకు బిల్లులు అప్‌లోడ్ చేశామని వివరించారు. ఇటీవల జల వనరుల శాఖా మంత్రి సమీక్షలో బకాయిల వివరాలు ఇవ్వాలని ఆదేశించడంతో ఉత్తరాంధ్ర ప్రాజెక్టులకు చెల్లించాల్సిన బిల్లులపై నివేదిక రూపొందించి అందజేశామన్నారు.

ఇదిలావుండగా ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో ఉత్తరాంధ్రలో 6.18 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలని ప్రతిపాదించామన్నారు. తోటపల్లి ప్రాజెక్టు కింద పాత ఆయకట్టు 64 వేల ఎకరాలతోపాటు కొత్తగా తవ్విన కాలువల ద్వారా 84 వేల ఎకరాలకు నీరు విడుదల చేశామన్నారు. ఇంకా వంశధార, తాటిపూడి ప్రాజెక్టుల కింద ఆయకట్టుకు నీరు విడుదల చేశామన్నారు. కాగా, ప్రాజెక్టుల కింద కాలువల నిర్వహణ కోసం ఈ ఏడాది రూ.20 కోట్లు అవసరమని ప్రతిపాదించామన్నారు. ఇంకా నదులు, కాలువల గట్లు పటిష్టం చేయడం, గండ్లు పూడ్చడం, నిర్వహణకు నిధులు అవసరమని కోరినట్టు సీఈ సుగుణాకరరావు తెలిపారు. కాలువల పర్యవేక్షణకు 728 మంది లస్కర్లను తాత్కాలిక ప్రాతిపదికన నియమిస్తామన్నారు.

పాండ్రంగి - కేడీపేట మధ్య బస్సు సౌకర్యం కల్పించాలని వినతి

భీమునిపట్నం (రూరల్), జూలై 4 : పద్మనాభం మండలం పాండ్రంగి నుంచి కొయ్యూరు మండలం కృష్ణదేవి పేట వరకు బస్సు సౌకర్యం కల్పించాలని సొసైటీ ఫర్ ఎకన మికల్లీ బేక్ వర్డు సెక్షన్స్ అసోసియేషన్ (ఎస్ఈబీ ఎస్ఏ) జిల్లా నాయకులు కె. శివ నారాయణరాజు, పి. అరవింద్ కుమార్‌రాజు కోరారు.ఈమేరకు గురువారం వారు భీమిలిలో ఆర్‌డీఓకు వినతిపత్రం అందించారు.మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జన్మించిన, మరణించిన ఆయా ప్రాంతాల మధ్య వంద కిలోమీటర్ల దూరం ఉంటుందని, పర్యాటకుల సౌకర్యార్థం బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు.

6న ఉచితంగా రేబిస్ టీకాలు

ఆరిలోవ, జూలై 4 : ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా పెంపుడు జంతువులకు ఈనెల 6న ఉచితంగా టీకాలు వేయనున్నట్టు పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకుడు ఎస్. శ్రీనివాసరావు తెలిపారు. గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. పెంపుడు కుక్కల్లో సుమారు 150 జూనోటిక్ వ్యాధులు ఉంటాయని, వాటిలో అత్యంత ప్రమాదకరమైనది రేబిస్ అని తెలిపారు. కుక్కలకు ఈ టీకా వేయించడం వల్ల ఆ వ్యాధి రాదని చెప్పారు.

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో వెంకన్న శంఖు,నామ, చక్రాలు దగ్ధం

సాగర్‌నగర్, జూలై 4 : రుషికొండలోని శ్రీమహాలక్ష్మి గోదాదేవి సహిత వెంకటేశ్వరస్వామి ఆలయం వద్ద విద్యుత్ దీపాలంకరణలతో ఉన్న శంఖు, నామ,చక్రాలు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల బుధవారం అర్ధరాత్రి దగ్ధమయ్యాయి. బోర్డు నుంచి ఒక్కసారిగా మంటలు వ్యాపించడంతో అవి పూర్తిగా కాలిపోయాయి. వెంటనే టీటీడీ సిబ్బంది బోర్డుకు విద్యుత్ సరఫరా నిలిపివేసి కాలిన శంఖు, నామ, చక్రాలపై పరదా కప్పారు. బీచ్ రోడ్డులో ప్రయాణించే వారికి ఇవి ఎంతో అందంగా, ఆధ్యాత్మిక వినోదాన్ని కలుగజేసేవి.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ఆనందపురం, జూలై 3 : మండలంలోని శొంఠ్యాం 11 కేవీ సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ లైన్ల మరమ్మతు దృష్ట్యా శుక్రవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 వరకు సరఫరా నిలిపివేయనున్నట్టు ఏఈ సురేష్‌కుమార్ తెలిపారు. గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రామవరం, జీఎస్ అగ్రహారం, గోరింట, ఎర్రవానిపాలెం, భీమన్న దొరపాలెం, కొలవానిపాలెం, కణమాం, పప్పులవానిపాలెంకు సరఫరా ఉండదని, వినియోగదారులు గమనించాలన్నారు.

మధురవాడ పరిధిలో..

మధురవాడ : మధురవాడ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని 11 కేవీ శివశక్తినగర్ ఫీడర్ నిర్వహణ పనుల దృష్ట్యా శుక్రవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 వరకు సరఫరా నిలిపివేయనున్నట్టు జోన్-3 డీఈ పోలాకి శ్రీనివాసరావు తెలిపారు. మారికివలస జేఎన్ఎన్‌యూఆర్ఎం కాలనీ, వైఎస్సార్ కాలనీ, గాయత్రీ విద్యా పరిషత్ ఆస్పత్రి, కార్పెంటర్స్ కాలనీ, దివ్యాంగుల కాలనీ, శివశక్తినగర్ రోడ్, అయ్యప్ప నగర్, శ్రీలక్ష్మీనగర్, సద్గురుసాయినాథ్ కాలనీ, గణేష్‌నగర్ రోడ్ ప్రాంతాలకు సరఫరా ఉండదని చెప్పారు.

అప్పన్నకు పసిడి కుసుమార్చన

సింహాచలం, జూలై 4 : వరాహలక్ష్మీనృసింహస్వామికి ఆర్జిత సేవల్లో భాగంగా గురువారం పసిడి కుసుమార్చన వైభవంగా నిర్వహించారు. వేకువజామున సుప్రభాతసేవతో స్వామివారిని మేల్కొలిపి ప్రభాతారాధనలు జరిపారు. ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో స్వర్ణాభరణాలతో అలంకరించి ప్రత్యేక వేదికపై అధిష్ఠింపజేశారు. ఆలయ పద్మనిధి నుంచి పసిడి సంపెంగలు తీసి భక్తులతో స్పృశింపజేసి బేడామండప ప్రదక్షిణ చేశారు. అనంతరం భక్తుల గోత్రనామాలతో ముఖ్య అర్చకులు సాతులూరి నరసింహాచార్యులు సంకల్పించి విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనములు చేసి షోడశోపచారాలు సమర్పించారు. నృసింహ అష్టోత్తర శతనామావళి పఠిస్తూ అన్ని నామాలకు ఒకటి చొప్పున పసిడి సంపెంగలతో పూజలు చేశారు. తరువాత అదే వేదికపై ఆర్జిత నిత్య కల్యాణం వైభవంగా జరిపారు.

ఉద్యోగులకు జీతాల చెల్లింపుపై హర్షం

పద్మనాభం (రూరల్), జూలై 4 : రాష్ట్రంలోని ఉద్యోగులకు ప్రభుత్వం సకాలంలో జీతాలు చెల్లించడంపై ఏపీటీఎఫ్, యూటీఎఫ్ జిల్లా ప్రతినిధులు బోని సూర్యనారాయణ. ఉప్పాడ అప్పారావు హర్షం వ్యక్తం చేశారు. గురువారం వారు ఒక ప్రకటన విడుదల చేశారు. గత వైసీపీ ప్రభుత్వం నాలుగున్నరేళ్లలో ఎప్పుడూ 1వ తేదీన జీతాలు వేసిన పాపానపోలేదని, కూటమి అధికారంలోకి వచ్చిన మొదటి నెలే 1న జీతాలు వేసిందన్నారు.

సినిమా గైడ్

- **కల్కి :** మెలోడి, జగదాంబ, రమాదేవి, సంగం, శరత్, శ్రీరామ, శ్రీకన్య, గోకుల్, కిన్నెర, కామేశ్వరి, శ్రీవెంకటేశ్వర, శ్రీలక్ష్మీనరసింహ-1,2 (104 ఏరియా), ఊర్వశి (కంచరపాలెం), సుకన్య (గోపాలపట్నం), మోహిని, శ్రీకన్య (గాజువాక), నటరాజ్-2 (పెందుర్తి), లిఖిత (శ్రీహరిపురం), సీతారామయ్య (పరవాడ), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), అరుణ (పెదగంట్యాడ), గణేష్, సప్తగిరి (తగరపువలస)
- **మహరాజ :** రమాదేవి, తాతా (తగరపువలస), లక్ష్మీకాంత్ కాంప్లెక్స్ (గాజువాక)
- **డెస్పికెబుల్ ఎం.ఇ.4 :** శారద
- **14 :** వెంకటేశ్వర
- **ప్రభుత్వ జూనియర్ కళాశాల :** లక్ష్మీకాంత్ కాంప్లెక్స్ (గాజువాక)
- **హరోం హర :** రాములమ్మ (తగరపువలస)

రైతు బజార్‌లో ధరలు (కిలో/ రూ.ల్లో)

ఉల్లిపాయలు 37,టమాటా 42, వంకాయలు (తెలుపు) 42, వంకాయలు (నలుపు) 32, బెండకాయలు 22, పచ్చిమిర్చి 84, కాకరకాయలు 48, బీరకాయలు 40, ఆనపకాయలు 18, కాలీఫ్లవర్ 40, క్యాబేజ్ 34, క్యారేట్ 36, దొండకాయలు 22, బంగాళా దుంపలు 32, అరటికాయ (పె)6, మునక్కాడలు (కిలో) 80, అల్లం (పాతది) 145, బరబటి 54, ముల్లంగి 24, నిమ్మకాయలు (కిలో) 75, గోరుచిక్కుడు 52, దోస కాయలు 16, వెల్లుల్లి (పెద్దవి) 200, కొబ్బరికాయ (పెద్దది) 23, బీన్స్ (పెన్సిల్) 124, పొటల్స్ 32, కీరదోస 32, కాప్సికమ్ 76, పొట్లకాయ (పెద్దది) 20, చేమదుంపలు 30, చిలగడదుంపలు 44, కంద 54, దేముడు చిక్కుడు 84, కొండఉసిరి 75, కరివేపాకు (కిలో) 35, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 4, పాల కూర (కట్ట) 34, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 40, బూడిద గుమ్మడికాయ 28, కర్రపెండలం 24, మామిడి అల్లం 70, బొప్పాయి 33, జామకాయలు (కిలో) 48.

కోడిగుడ్లు (నెక్)

(వంద - రూ.లలో)	
విశాఖపట్నం	550
విజయనగరం	554
శ్రీకాకుళం	554

చికెన్ ధరలు

బ్యాగ్		
రైతు ధర	--	115
ఫారం ధర	--	135
విత్ స్కిన్	--	240
స్కిన్‌లెస్	--	250

మరికొన్ని సిటీ వార్తలు పేజీ I లో..



భీమిలిలో అల్లూరి విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న టీడీపీ నాయకులు



పాండ్రంగిలో అల్లూరి జయంతి వేడుకలు

యువతకు ఆదర్శం అల్లూరి

జయంతి వేడుకల్లో వక్తలు

భీమునిపట్నం, జూలై 4 : తూర్పు, భీమిలి నియోజకవర్గాల్లోని అన్ని ప్రాంతాల్లోనూ అల్లూరి సీతారామరాజు జయంతి గురువారం ఘనంగా నిర్వహించారు. భీమిలిలో బీచ్ రోడ్‌లో వున్న అల్లూరి విగ్రహానికి టీడీపీ నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, బీజేపీ డివిజన్ అధ్యక్షురాలు కంటుభుక్త సునీత, తదితరులు పాల్గొన్నారు. మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో వున్న అల్లూరి విగ్రహానికి ఆదర్శ హిందీ ప్రేమి మండలి గౌరవాధ్యక్షుడు గంటా నూకరాజు, ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు కృష్ణారావు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ విష్ణుమూర్తి అల్లూరి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించగా సీపీఎం ఆధ్వర్యంలో ఆ పార్టీ నేత నేరేళ్లవలస రమణ బీచ్‌రోడ్‌లో వున్న అల్లూరి విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. వైసీపీ కార్యాలయంలో మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు అల్లూరి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అల్లిపిల్లి నర్సింగరావు, ఎస్. కరుణాకర్‌రెడ్డి, జీవీ రమణ, జీరు పద్మ, చిల్ల ప్రమీల, వెంకటరావు పాల్గొన్నారు.

తగరపువలస : తగరపువలస, చిట్టివలస పరిధిలోని పలు ప్రాంతాల్లో అల్లూరి జయంతి ఘనంగా నిర్వహించారు. చిట్టివలసలోని సీఐటీయూ కార్యాలయం వద్ద సీపీఎం నాయకులు అల్లూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జోన్ కార్యదర్శి మూర్తి, సీఐటీయూ నాయకులు అప్పలనాయుడు, నరసింగరావు పాల్గొన్నారు. తగరపువలసలోని సీపీఐ కార్యాలయంలో ఏఐటీయూసీ కార్యదర్శి కొండపు ఈశ్వరరావు అధ్యక్షతన జరిగిన వేడుకల్లో అల్లు బాబూరావు, నూలు ఆదినారాయణ, మావూరి సన్యాసమ్మ, తదితరులు అల్లూరి చిత్రపటానికి పూలమాల వేసి, నివాళి అర్పించారు. 1వ వార్డులో టీడీపీ ఆధ్వర్యంలోనూ, బంగ్లామెట్ట పాఠశాలలో ఉపాధ్యాయులు అల్లూరి జయంతి వేడుకలు నిర్వహించారు. చిల్లపేటలో కాంగ్రెస్ పార్టీ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వేడుకలు జరిపారు.

సాగర్‌నగర్ : విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు చిరస్మరణీయుడని బీజేపీ 8వ వార్డు అధ్యక్షుడు నాగరాజు, ఆ పార్టీ వార్డు జనరల్ సెక్రటరీ గరికిన ఎల్లాజీ అన్నారు. సాగర్‌నగర్‌లో అల్లూరి విగ్రహానికి వారు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కె.సురేంద్రమోహన్, పి. శ్రీనివాస్, అచ్యుతరావు, సత్యనారాయణ, కె. సీతారాం, రఘు చైతన్య, సీతామహాలక్ష్మి, టీడీపీ నాయకుడు ఎరుపల్లి లక్ష్మణ, తదితరులు పాల్గొన్నారు.



మధురవాడలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వేడుకలు

కొమ్మాది : బ్రిటీష్ వారిని గడగడలాడించిన విప్లవ వీరుడు అల్లూరి అని చంద్రంపాలెం నాయకులు అన్నారు. చంద్రంపాలెంలోని బాపూజీ కళా మందిరంలో ఉన్న అల్లూరి విగ్రహానికి వారు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పిళ్లా శ్రీనివాసరావు, పీస రామారావు, జగ్గుపల్లి నాని, పిళ్లా కృష్ణ మూర్తిపాత్రుడు, సూరిబాబు నాగోతి తాతారావు పాల్గొన్నారు. అలాగే కొమ్మాదిలో భీమిలి ఎస్సీ సెల్ ఇన్‌చార్జి సియాద్రి కనకరాజు అల్లూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు గుంటబోయిన శ్రీనివాస్, హనుమాన్ యూత్ అధ్యక్షుడు అప్పలరాజు, గుంటబోయిన సంజీవ్, పోతిన ప్రసాద్, ఎల్లాజీ పాల్గొన్నారు.

ఆనందపురం : తహసీల్దార్ కార్యాలయంలో అల్లూరి జయంతి ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ హేమంత్‌కుమార్, తదితరులు అల్లూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ రాజేష్,వీఆర్‌ఓలు, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

మధురవాడ : అల్లూరి సీతారామరాజు యువతకు ఆదర్శప్రాయుడని మధురవాడ పౌర సంక్షేమ సంఘం అధ్యక్షుడు నాగోతి సూర్యప్రకాశ్ అన్నారు. ఆ సంఘం ఆధ్వర్యంలో స్వతంత్రనగర్ ప్రభుత్వ వైద్యశాల సమీపంలో ఉన్న అల్లూరి విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ మానస లక్ష్మి, పౌర సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొన్నారు. మధురవాడ శిల్పారామంలో పరిపాలనాధికారి విశ్వనాథరెడ్డి శిల్పారామం ఆవరణలో ఉన్న అల్లూరి విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

సింహాచలం : అల్లూరి సీతారామరాజు చేసిన పోరాటాలు నాటి యువతకు స్ఫూర్తిదాయకంగా నిలిచాయని సింహాచలం దేవస్థానం డిప్యూటీ ఈఓ సింగం రాధ అన్నారు. దేవస్థానం పరిపాలనా భవనంలో ఏఈఓ ఎన్. ఆనందకుమార్, తదితరులు అల్లూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రమణమూర్తి, వేద పండితులు గోదావరి సురేష్‌శర్మ ఘనాపాటి, ఎస్. సంతోష్‌శర్మ, పర్యవేక్షణాధికారులు అప్పారావు, శ్రీనివాస్, దేవస్థానం హైస్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సిరిపురం : వీఎంఆర్డీఏ భవన్‌లో అల్లూరి జయంతి ఘనంగా నిర్వహించారు. వీఎంఆర్డీఏ కార్యదర్శి దాట్ల కీర్తి అల్లూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ బలరామరాజు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పాండ్రంగిలో తూతూమంత్రంగా వేడుకలు

పద్మనాభం : ప్రభుత్వం అల్లూరి జయంతిని రాష్ట్ర ఉత్సవంగా చేయమంటే అధికారులు చాలా సాదాసీదాగా చేపట్టి తుస్సుమనిపించారు. షామియానాలు, కుర్చీలు కూడా మొక్కుబడిగా వేశారు. దీంతో కార్యక్రమం కోసం వచ్చిన వారు నిలబడాల్సి వచ్చింది. కూటమిలో కీలకమైన జనసేన, ఇతర పార్టీల నేతలకు కూడా సమాచారం ఇవ్వలేదు. ముఖ్య అతిథులుగా వస్తారనుకున్న జిల్లా కలెక్టరు, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అనివార్య కారణాల వల్ల రాకపోవడంతో ఉత్సవానికి కొంతలోటు ఏర్పడింది. మూడు గంటల పాటు నిర్వహించిన ఉత్సవంలో పాల్గొన్న ప్రజలకు, విద్యార్థులకు కనీసం మంచినీటి సదుపాయం గాని, స్నాక్స్ గాని ఏర్పాటు చేయలేదు.కాగా ఎమ్మెల్యే గంటా కుమారుడు రవితేజ, మాజీ మంత్రి అప్పలనర్సింహరాజు, భీమిలి ఆర్డీఓ భాస్కరరెడ్డి, పర్యాటక శాఖ రీజనల్ డైరెక్టరు శ్రీనివాసరావు, తదితరులు అల్లూరి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం అల్లూరి జనన గృహంలోని ఆయన విగ్రహానికి, ఆయన మాతృమూర్తి సూర్యనారాయణమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సత్యనారాయణరాజు ప్రదర్శించిన అల్లూరి నాటకం ఆకట్టుకుంది. విద్యార్థులు పలు సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చారు. అనంతరం పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు, క్రీడల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ గాడు వెంకటప్పడు, పర్యాటకశాఖ జిల్లా అధికారి జ్ఞానవేణి, ఎంపీడీఓ శైలజ, తహసీల్దారు వెంకటరావు, పద్మనాభం,భీమిలి టీడీపీ మండల అధ్యక్షులు రమణ, డీఏఎస్ రాజు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు దామోదరరావు,మాజీ ఎంపీపీలు లీలావతి, గోపీబాబు, సర్పంచ్ ఝాన్సీ, ఎంపీటీసీ సభ్యులు నారాయణమ్మ, స్థానిక నాయకులు రామరాజు, మహంతి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

విలువలతో కూడిన రాజకీయాలకు రోశయ్య స్ఫూర్తి

జయంతి వేడుకల్లో ప్రజాప్రతినిధులు



టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావును సత్కరిస్తున్న రోశయ్య బంధువులు, అతిథులు

సిరిపురం, జూలై 4 : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, తమిళనాడు గవర్నర్‌గా పని చేసిన కొణిజేటి రోశయ్య రాజకీయ భీష్మచార్యులుగా ఎదిగారని వక్తలు కొనియాడారు. విలువలతో కూడి రాజకీయాలు చేయడంలో ఆయన్ను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. సిరిపురం వీఎంఆర్డీఏ చిల్డ్రన్స్ థియేటర్‌లో గురువారం రాత్రి రోశయ్య 91వ జయంతి ఘనంగా నిర్వహించారు. ముందుగా పైడా విద్యా సంస్థల అధినేత పైడా కృష్ణప్రసాద్ అధ్యక్షతన మాజీ రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేష్, ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్,టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు కొణతాల రామకృష్ణ, గణబాబు, పంచకర్ల రమేష్‌బాబు, తదితరులు రోశయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ రాజకీయాలను కేవలం రాజకీయాలుగా చూసిన వ్యక్తి రోశయ్య అన్నారు. ఆయన దగ్గర నుంచి ఎన్నో విషయాలు నేర్చుకున్నానన్నారు యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ మాట్లాడుతూ ఆయన సుదీర్ఘ రాజకీయాలను కీర్తిస్తూ పుస్తకం రాయాలనుకున్నప్పటికీ సగంలోనే వదిలేశానని తెలిపారు. కొణతాల మాట్లాడుతూ రోశయ్యతో కలిసి పనిచేయడం ఎప్పుడూ మరిచిపోలేనన్నారు. పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ రాజకీయాల్లో రోశయ్య వంటి వారు అరుదుగా ఉంటారన్నారు. కార్యక్రమంలో కంకటాల మల్లిక్, వైభవ్ జ్యువెలర్స్ మల్లిక, మట్టపల్లి హనుమంతురావు, సీఎంఆర్ అధినేత మావూరి వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

గిరి ప్రదక్షిణ ఏర్పాట్లు పరిశీలన

ఎంవీపీ కాలనీ, జూలై 4 : ఈనెల 20న జరిగే గిరి ప్రదక్షిణ నేపథ్యంలో కలెక్టర్ హరీంద్ర ప్రసాద్, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ తదితరులు అప్పుఘర్ వద్ద పరిస్థితిని గురువారం పరిశీలించారు. గిరి ప్రదక్షిణ రోజున సింహాచలం నుంచి హనుమంతువాక, కైలాసగిరి, తెన్నేటి పార్కు మీదుగా అప్పుఘర్ వద్దకు వేలాదిగా భక్తులు తరలివచ్చి, ఇక్కడ సముద్ర స్నానం చేస్తారు. చాలామంది ఇక్కడే కొద్దిసేపు సేద తీరుతారు. ఈమేరకు అక్కడ చేయాల్సిన ఏర్పాట్లపై ఉన్నతాధికారులు అధికారులకు సూచించారు. కనీస వసతి, పబ్లిక్ టాయిలెట్‌లు, మంచినీరు. నీడనిచ్చే షెల్టర్లు ఏర్పాటు చేయాలని చెప్పారు.

కొనసాగిన ఇళ్ల పట్టాల సర్వే

మధురవాడ, జూలై 4 : జీవీఎంసీ 7వ వార్డు మానం ఆంజనేయనగర్ కాలనీలో రెవెన్యూ అధికారులు గురువారం కూడా ఇళ్ల పట్టాల సర్వే చేపట్టారు. తొలి రోజు 150 పట్టాల వివరాలు సేకరించగా రెండో రోజు 170 వరకు పట్టాల వివరాలు సేకరించి, వివరాలు నమోదు చేశారు.

'ఎయిడెడ్ కళాశాల అధ్యాపకులను తొలగించాలి'

వెంకోజీపాలెం, జూలై 4 : ఏయూ మాజీ వీసీ ప్రసాదరెడ్డి పాలనా కాలంలో డిగ్రీ కళాశాలల నుంచి తీసుకొచ్చిన ఎయిడెడ్ కళాశాలల అధ్యాపకులను వెంటనే వారికి నిర్ధేశించిన ప్రభుత్వ కళాశాలలకు పంపించాలని అపోటా గౌరవ అధ్యక్షుడు ప్రొఫెసర్ జాలాది రవి ఆధ్వర్యంలో వర్సిటీ అధ్యాపకులు రిజిస్ట్రార్‌కి, ప్రిన్సిపాల్‌కు గురువారం వేర్వేరుగా వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎయిడెడ్ అధ్యాపకుల్ని వర్సిటీ బోధనలోకి తీసుకురావడం వల్ల అనేక నష్టాలు చోటుచేసుకున్నాయని, వర్సిటీ సంస్కృతి సర్వనాశనం అయ్యిందని చెప్పారు. అధికారులు వెంటనే తగు చర్యలు తీసుకోకపోతే ఉద్యమిస్తామన్నారు.

వంద ఆవులకు లంపీ స్కిన్ నివారణ టీకాలు

పద్మనాభం, జూలై 4 : మండలంలోని రెడ్డిపల్లి గ్రామంలో నిర్వహించిన ఉచిత పశు వైద్య శిబిరంలో లంపీస్కిన్ వ్యాధి నివారణకు వంద ఆవులకు టీకాలు వేశారు. ఈ వ్యాధి సోకిన పశువుల వల్ల రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతుంది. ఈనేపథ్యంలో వైద్య శిబిరాల ద్వారా టీకాల కార్యక్రమాన్ని పశువైద్యాధికారులు చేపడుతున్నారు.

సేంద్రియ పంటలతో ఆరోగ్యం

పద్మనాభం, జూలై 4 : సేంద్రియ పంటలు ఆరోగ్యకరమని గ్రీన్ క్లైమేట్ ఎన్‌జీఓ వ్యవస్థాపక కార్యదర్శి జేవీ రత్నం అన్నారు.గురువారం ఆయన పద్మనాభంలోని కస్తూరిబాగాంధీ బాలికల విద్యాలయంలో మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏటా కలుషిత ఆహారం తినడం వల్ల ప్రతి పది మందిలో ఒకరు అనారోగ్యానికి గురవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాలయం ప్రిన్సిపాల్ గ్రేస్ లిల్లీ, ఏక్షన్ ఎయిడ్ ప్రతినిధి కృష్ణకుమారి, రవితేజ, పాల్గొన్నారు.

గోశాల కూడలికి రంగా పేరు పెట్టాలి

సింహాచలం, జూలై 4 : కాపు సామాజిక వర్గానికి పలు సేవలందించిన వంగవీటి మోహన రంగా పేరును పాతగోశాల కూడలికి పెట్టాలని జనసేన పార్టీ భీమిలి ఇన్‌చార్జి పంచకర్ల సందీప్ డిమాండ్ చేశారు. రంగా జయంతి పురస్కరించుకుని గురువారం ఆయన రంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీఆర్‌టీఎస్ సింహాచలం కారిడార్ నిర్మాణంలో భాగంగా ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా ఇష్టానుసారంగా విగ్రహాన్ని తొలగించి కొంతమేర ధ్వంసం చేయడం దారుణమన్నారు. జీవీఎంసీ అధికారులు తక్షణమే స్పందించి విగ్రహాన్ని పునర్నిర్మించాలని, గోశాల కూడలికి అతని పేరు పెడుతూ గెజిట్ నోటిఫై చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన వార్డు అధ్యక్షుడు మజ్జి సూరిబాబు, వైసీపీ నేత, అడివివరం సొసైటీ అధ్యక్షుడు కర్రి అప్పలస్వామి, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సతివాడ శంకరరావు, వరాహ దేవరాయ తూర్పు కాపు సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎన్ని భాస్కరరావు పాల్గొన్నారు. 98వ వార్డు టీడీపీ అధ్యక్షుడు పంచదార్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కార్పొరేటర్ పివి నరసింహం రంగా విగ్రహానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. అలాగే అడివివరం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ నేత పాశర్ల ప్రసాద్ సారథ్యంలో మరికొందరు నాయకులు కూడా రంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

వైఎస్సార్ జయంతికి విస్తృత ఏర్పాట్లు : అమర్

ఎండాడ, జూలై 4 : వైఎస్సార్ జయంతికి విస్తృత ఏర్పాట్లు చేయాలని మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. గురువారం ఆయన ఎండాడలో ఉన్న ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో ముఖ్య నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్యకర్తల ఆలోచనలు, అభిప్రాయాలను, వారు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటామ చెప్పారు. అలానే ఎన్నికల్లో ఓటమికి గల కారణాలను, జరిగిన పొరపాట్లను సమీక్షించుకుంటున్నామని, వచ్చే వారం నుంచి నాయకులు, శ్రేణులను కలిసి వారి మనోభావాలు తెలుసుకుంటామని తెలిపారు. కూటమి అధికారంలోకి వచ్చి నెల రోజుల అయ్యిందని , మరో నాలుగు నెలల పాటు పాలనా విధానాన్ని పరిశీలించి అప్పుడు మాట్లాడతామన్నారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు తిప్పల నాగిరెడ్డి, వాసుపల్లి గణేష్‌కుమార్, చింతలపూడి వెంకటరామయ్య, మేయర్ హరి వెంకటకుమారి, ఉత్తమ సమన్వయకర్త కేకే రాజు, ఎమ్మెల్సీ కల్యాణి పాల్గొన్నారు.

పుస్తకాలు వితరణ

వెంకోజీపాలెం, జూలై 4 : ఆస్ట్రేలియా నుంచి వచ్చిన ప్రముఖ వ్యాపారవేత్త శ్రీధర్ కరుణాకర్, ఆస్ట్రేలియా విశ్వవిద్యాలయం గణిత అధ్యాపకులు, ప్రవాస రచయిత్రి ఆచార్య ఉషశ్రీదేవి, తెలుగు శాఖ ప్రొఫెసర్ అయ్యగారి సీతారత్నం పలు పుస్తకాలను ఏయూకి వితరణగా అందజేశారు.ఈమేరకు వారు గురువారం రిజిస్ట్రార్ కిషోర్‌బాబును ఆయన కార్యాలయంలో కలిసి పుస్తకాలు ఇచ్చారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెలగపూడి

21వ వార్డులో వంగవీటి విగ్రహావిష్కరణ

పెదవాల్తేరు, జూలై 4 : అన్ని దానాల కంటే రక్తదానం గొప్పదని తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు అన్నారు. వంగవీటి మోహన రంగా జయంతి పురస్కరించుకుని గురువారం 21వవార్డు ఓల్డ్ సీబీఐ విద్యానగర్ కాలనీలో ఏర్పాటు చేసిన రంగా విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పీతల అమరేంద్ర, పీతల అవినాష్, విద్యానగర కాలనీ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

వంగవీటి విగ్రహావిష్కరణ అడ్డగింపు

ఎండాడ, జూలై 4 : జీవీఎంసీ 8వ వార్డు ఎండాడ చెరువు ప్రాంతంలో వంగవీటి మోహన రంగా విగ్రహాన్ని ఆయన అభిమానులు, కొందరు జనసేన నాయకులు బుధవారం అర్ధరాత్రి ఏర్పాటు చేశారు. గురువారం ఉదయం నేతల చేతుల మీదుగా ఆవిష్కరణకు సన్నాహాలు చేశారు. ఈ విషయమై కొందరు స్థానికులు ఫిర్యాదు చేయడంతో జోన్-2 టౌన్ ప్లానింగ్ సిబ్బంది వచ్చి అడ్డుకుని అనుమతి తీసుకున్న తరువాతే విగ్రహాన్ని ఆవిష్కరించాలని చెప్పారు. ఇరువర్గాల మధ్య కొద్దిసేపు వాగ్వాదం అనంతరం నిర్వాహకులు విగ్రహావిష్కరణ వాయిదా వేశారు.

7న ఉపకార వేతనాల కోసం ప్రతిభ పరీక్ష

ఎండాడ, జూలై 4 : ఎండాడలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ పీపుల్స్ ఎడ్యుకేషన్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంబేడ్కర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఎయిమ్స్), అంబేడ్కర్ కాలేజ్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (యాక్ట్స్) విద్యార్థులకు ఉపకార వేతనాల కోసం ఈనెల 7న కళాశాల ఆవరణలో ప్రతిభ పరీక్ష నిర్వహించనున్నట్టు ఇనిస్టిట్యూట్ సెక్రటరీ, కరస్పాండెంట్ జేవీ ప్రభాకర్ తెలిపారు. గురువారం ఆయన కళాశాలలో పరీక్షకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పరీక్షలో ప్రతిభ చూపిన విద్యార్థులకు హైదరాబాద్‌కు చెందిన లతారాజా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు కేకే రాజా స్కాలర్ షిప్స్ అందించనున్నట్టు చెప్పారు. విద్యార్థులు ముందుగా కళాశాలలో పేర్లు నమోదు చేసుకోవాలని చెప్పారు. పూర్తి వివరాలకు 9440428812, 9440445176 నెంబర్లను సంప్రదించాలని ఆయన సూచించారు.

'తుప్పలను తొలగించాలి'

ఆరిలోవ, జూలై 4 : విమ్స్ పరిసర ప్రాంతాల్లో ఉన్న తుప్పలు, ముళ్ల కంపలను తొలగించాలని టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి ఒమ్మి సన్యాసిరావు, విశాఖ పార్లమెంట్ కార్యదర్శి ఒమ్మి పోలారావు, ఆరిలోవ సీఐ గోవిందరావు కోరారు. గురువారం వారు ఆస్పత్రిలో విమ్స్ డైరెక్టర్ కె. రాంబాబుతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆస్పత్రి పరిసర ప్రాంతాల్లో తుప్పలు ఎక్కువగా ఉండడం వల్ల అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని, గంజాయి, డ్రగ్స్ వంటి వాటిని నివారించడంలో భాగంగా తుప్పలను తొలగించాలని విజ్ఞప్తి చేశారు.

అన్నా క్యాంటీన్ పునరుద్ధరణ పనులకు శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న రవితేజ

కొమ్మాది, జూలై 4 : పేదలకు రూ. 5 లకే కడుపు నిండా అన్నం పెట్టే బృహత్తర కార్యక్రమం అన్నా క్యాంటీన్ అని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తనయుడు గంటా రవితేజ అన్నారు. గురువారం అయన 5వ వార్డు కార్పొరేటర్ మొల్లి హేమలతతో కలిసి మారికవలసలో అన్నా క్యాంటీన్ పునరుద్ధరణ పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకుడు మొల్లి లక్ష్మణరావు, నాగోతి సత్యనారాయణ, జనసేన వార్డు అధ్యక్షుడు దేవర శివ, మాజీ కార్పొరేటర్ మన్యాల సోంబాబు, బోయి వెంకటరమణ, బొయి రమాదేవి, నమ్మి శ్రీను, కొండపురాజు, తదితరులు పాల్గొన్నారు.

జీవో 117తో విద్యా వ్యవస్థ నాశనం : ఏపీటీఎఫ్

ఆనందపురం, జూలై 3 : ప్రభుత్వ పాఠశాలల మనుగడకు గొడ్డలి పెట్టులా ఉన్న జీవో 117ను ప్రభుత్వం రద్దు చేయాలని ఏపీటీఎఫ్ మండల అధ్యక్షుడు గంగాధరుడు కోరారు. గుమ్మడివానిపాలెం ఎంపీపీ పాఠశాలలో గురువారం ఆ సంఘం కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన విద్యా విధానంలో భాగంగా గత ప్రభుత్వం అమలు చేసిన జీవో 117 వల్ల ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గిపోయిందన్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే కొన్నేళ్ల తరువాత ప్రభుత్వ పాఠశాలలు కనుమరుగై, ప్రజలకు ప్రభుత్వ విద్య దూరమయ్యే ప్రమాదం ఉందన్నారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో తెలుగు, ఇంగ్లీషు మాధ్యమాలను కొనసాగించాలన్నారు. ఈ సమావేశానికి ఏపీటీఎఫ్ రాష్ట్ర పూర్వ కార్యదర్శి వెంకటపతిరాజు, రాష్ట్ర కార్యదర్శి కోటన శ్రీను, జిల్లా అధ్యాపకులు కరుణాకరరావు, జిల్లా ప్రధాన క్యార్యదర్శి రామకృష్ణ, మన్యం జిల్లా కార్యదర్శి మురళీకృష్ణ, మండల కార్యదర్శి పి. రమేష్, గౌరవ అధ్యక్షుడు బాబూరావు పాల్గొన్నారు.

ఛాత్రోపాధ్యాయులకు ప్రాక్టికల్ పరీక్షలు

భీమునిపట్నం, జూలై 4 : పట్టణంలోని డైట్ కళాశాలలో ద్వితీయ సంవత్సర ఛాత్రోపాధ్యాయులకు గురువారం స్థానిక జీవీఎంసీ పండిట్ నెహ్రూ హైస్కూల్‌లో ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించారు. పరీక్షలను డైట్ కళాశాల లెక్చరర్ ఎస్. త్రినాథరావు పర్యవేక్షించారు. పాఠశాల హెచ్ఎం తిరుమల శ్రీదేవి, ఉపాధ్యాయులు వెంకటేశ్వరరావు, చంద్రరావు, కుసుమలత ఎక్స్‌టర్నల్‌గా వ్యవహరించారు.

ముఖ్య నాయకులతో ముత్తంశెట్టి సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి శ్రీనివాసరావు

భీమునిపట్నం, జూలై 4 : దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 75వ జయంతిని (ఈనెల 8న) వైసీపీ కార్యకర్తలు ఘనంగా నిర్వహించాలని మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు కోరారు. గురువారం ఆయన పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీ అధినేత జగన్ ఆదేశాల మేరకు ఆ రోజు కార్యకర్తలు సేవా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. సమావేశంలో నాయకులు ముత్తంశెట్టి మహేష్, కార్పొరేటర్ దౌలపల్లి ఏడుకొండలరావు, పద్మనాభం ఎంపీపీ కంటుభుక్త రాంబాబు, ఆనందపురం నాయకులు మజ్జి వెంకటరావు, మధురవాడ నాయకులు పి. వెంకటరావు, అల్లిపిల్లి నర్సింగరావు, బూర రామకృష్ణ, ఎస్. కరుణాకర్‌రెడ్డి, వై. సూర్యనారాయణ, వాడమొదల జగ్గారావు, అముజూరి అప్పారావు, అక్కరమాని చినబాబు, ప్రమీల, పద్మ, మునకాల ఆదినారాయణ పాల్గొన్నారు.



4వ వర్ధంతి

మా హృదయ ఫలకాలపై చెక్కిన సజీవ శిల్పం మీ రూపం..
అనురాగానికి చిరునామా మీ హృదయం..
మీరు వేసిన ప్రతి అడుగు మాకు ఆదర్శం..
నడిచిన ప్రతీ దారి నదాశయం..
ప్రేమానురాగాలతో మా అందరికీ వెలుగునిచ్చి
మార్గదర్శకులై నిలిచారు. తుది శ్వాస వరకు
మాతో వరితపించిన మీరు మాకు దూరమై
నేటికి నాలుగు సంవత్సరములు గడిచినమా..
మీ మధుర స్మృతులు మా మదిలో మెదులుతూనే ఉన్నాయి.
మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని
భగవంతుని ప్రార్థిస్తూ...

జననం : 07-07-1971 మరణం : 05-07-2020

కీ॥శే॥ తాట్రాజు ఆదినారాయణ గారు
Ex. సర్పంచ్, తర్లువాడ
ఉత్తరాంధ్ర BAG మాజీ అధ్యక్షులు
గుడిలోవ దేవస్థానం మాజీ చైర్మన్

శోకతప్త హృదయాలతో..
భార్య : సత్యవతి
కుమారులు : జితేంద్ర ప్రసాద్, దివాకర్
కుమారులు , కుమార్తెలు : హేమంత్, వెంకటేష్, లహరి, భువన, జ్ఞానదీపు, స్నిగ్ధ
తమ్ముళ్ళు : అప్పారావు, రామస్వామి
మరదళ్ళు : కృష్ణ, అమృతవాణి, రాధ
కుటుంబ సభ్యులు మరియు బంధుమిత్రులు